
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 239 విశాఖపట్నం, 07 జూలై 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## సకల వర్గాల మనస్సును దోచిన జీవీఎల్


జీవీఎల్‌ను అభినందిస్తున్న రవీంద్రరెడ్డి, వెంగమాంబ శ్రీనివాస్, వర్మ తదితరులు


విశాఖ సమాచారమ్ ముఖ్య సంపాదకులు వీరభద్రరావును సత్కరిస్తున్న జీవీఎల్ మరియు విష్ణుకుమార్ రాజు



రక్తదానం చేస్తున్న కనకారావు
సెల్: 9290175667

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజలు తమతమ సమస్యలను విన్నవించుకునేందుకు వస్తే మన ప్రజాప్రతినిధులు వారికి కృత్రిమ నవ్వుతో స్వాగతం పలికి అయిష్టంగా వారి నుండి దరఖాస్తులు స్వీకరించి వారు వెళ్లిన వెంటనే చెత్తబుట్టలో పడేస్తారని అందరూ అనుకుంటారు. 90శాతం అలాగే ప్రవర్తిస్తారు కూడా. ప్రజల సమస్యలు పరిష్కరిస్తే వారు మళ్లీ తమ గుమ్మం తొక్కరనే భయం కూడా కొందరు రాజకీయ నాయకుల్లో ఉంటుంది. పదవీకాలం స్వల్పం కాబట్టి దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకునే లక్షణం గల ప్రజాప్రతినిధులు తమకు ఆర్థికంగా గిట్టుబాటు అయ్యే వ్యవహారాలనే పట్టించుకుంటారని కూడా ప్రజల నమ్మకం.

***ఇటువంటి వారికి భిన్నంగా సమస్యలను తీసుకువచ్చి పరిష్కరించండి అని కోరుతున్న వారిని, వారిలోని సమాజ సేవా భావనను గౌరవించి అటువంటి వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరం అని భావించి వారిని ఆహ్వానించి ఒక సముచిత వేదికపై వారందరినీ దుశ్శాలువలు కప్పి అభినందించిన ఏకైక నేత జీవీఎల్ నరసింహారావు.***

రాజకీయ నాయకులు జన్మదినోత్సవాలు (మిగతా 2లో)

## తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు కొత్త సీజేలు




దిల్లీ: తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు కొత్త సీజేల పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. ఏపీకి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, తెలంగాణకు జస్టిస్ అలోక్ అరదేను కొలీజియం సిఫార్సు చేసింది. మధ్యప్రదేశ్‌కు చెందిన జస్టిస్ అలోక్ అరదే.. 2009లో అక్కడి హైకోర్టు జడ్జిగా నియమితులయ్యారు. 2018 నవంబర్ నుంచి కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా కొనసాగుతున్నారు.

జమ్మూకశ్మీర్‌కు చెందిన జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ 2013లో అక్కడి హైకోర్టుకు జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన 2022 జూన్ నుంచి బాంబే హైకోర్టు జడ్జిగా ఉన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌ను మణిపుర్ హైకోర్టు సీజేగా సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. అది కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో దాన్ని కొలీజియం రద్దు చేసింది. తాజాగా ఏపీ హైకోర్టు సీజేగా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌ను సిఫార్సు చేసింది.

## డిసెంబరులోగా విశాఖలో ఇళ్ల నిర్మాణం పూర్తికావాలి: సీఎం



**అమరావతి:** కోర్టు కేసులతో ఇళ్ల స్థలాల పంపిణీ నిలిచిన చోట భూసేకరణపై దృష్టి పెట్టాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో గృహనిర్మాణ శాఖపై జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్‌డీఏ పరిధిలో ఇళ్ల నిర్మాణ పనులపై సీఎంకు అధికారులు వివరించారు. ఇప్పటికే కాంట్రాక్టర్ల ఎంపిక పూర్తయిందని తెలిపారు. సీఆర్‌డీఏలో ఇళ్ల నిర్మాణంపై కోర్టు విచారణ అంశాన్ని అధికారులు సీఎం వద్ద ప్రస్తావించారు.

విశాఖలో ఇళ్ల నిర్మాణం నిర్దేశిత సమయంలోగా పూర్తికావాలని సీఎం ఆదేశించారు. డిసెంబర్‌లోగా విశాఖలో ఇళ్ల నిర్మాణం పూర్తికి కార్యాచరణ చేపట్టాలని కోరారు. టిడ్కో ఇళ్ల వద్ద వాణిజ్య సముదాయాల ఏర్పాటుకు సీఎం పచ్చజెండా ఊపారు. తొలిదశలో 15 టిడ్కో (మిగతా 2లో)

## మరో కొత్త పార్టీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గురువారం డాక్టర్ నమ్మి అప్పలరాజు గారు పార్టీ ఆఫీసులో కొత్త తరానికి వారధి భావితరానికి రథసారథి బోడె రామచంద్ర యాదవ్ గారి నేతృత్వంలో ప్రజా సింహగర్జన భారీ బహిరంగ సభ బడుగు జీవుల బాగు కోసం అన్నదాతల భరోసా కోసం ఆడపడుచుల భద్రత కోసం యువతకు భవిత కోసం అరాచక పాలనపై పోరు దోపిడీ నేతలపై తిరుగుబాటు రాష్ట్ర ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా లక్షలాది గళాలు ఏకమై నినదించే వేదిక 23 .7. 2023 సమయం సాయంత్రం 3:45 నుండి 7 గంటల వరకు ప్రజా వేదిక (మిగతా 2లో)

## డీఆర్ఎంను కలిసిన ఎమ్మెల్యే గణబాబు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గురువారం విశాఖ డివిషనల్ రైల్వే మేనేజర్ అనూప్ సత్పతిని వారి కార్యాలయంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు కలవడం జరిగింది .

ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గంలో లిపలు రైల్వే సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి ప్రతిపాదించడం జరిగింది.

సుదీర్ఘకాల సమస్య రైల్వే ట్రాక్ క్రాసింగ్ లైన్, చాకలిగెడ్డ అండర్ పాస్ ద్వారా దాటడానికి సదుపాయం కల్పించాలని కోరిన ఎమ్మెల్యే గణబాబు.

పశ్చిమ నియోజకవర్గంలోని 56 వార్డ్ మూడు గ్రామాలకు దయానంద్‌నగర్ , చాకలిగెడ్డ & ముత్యమాంబ కాలనీ ఈ ప్రాంతాల చుట్టూ రైలు మార్గాల కారణంగా గత కొన్ని సంవత్సరాలుగా రవాణా సౌకర్యం లేదు. నేటికీ ప్రాంత ప్రజలు అవసరాలను లితీర్చుకోవడానికి రైలు మార్గాలను దాటడానికి మరియు నిరంతరం ప్రమాదాలకు గురవుతున్నారు. సమస్యను పరిష్కరించడానికి, లిరైల్వేలు పాదచారుల ప్రవేశం కోసం ఎన్‌సిసికి సమీపంలో ఉన్న సెవెన్-స్పాన్ బ్రిడ్జి లో ఒకదానిని పాదచారుల కొరకు మీరు ఏర్పాటు చెయ్యవలసిందిగా మరొక సారీ కోరారు.

గోపాలపట్నం, పాత గోపాలపట్నం, చందర్నగర్ , యెల్లపువానిపాలెం , సింహాచలం స్టేషన్ , కొత్తపాలెం ప్రాంతాలకు సంబందించినవి.

**సింహాచలం రైల్వే స్టేషన్**
వెనుక ఎల్‌సి- 491 , (మిగతా 2లో)

## గుండెపోటుతో లాలం మృతి





**విశాఖపట్నం , (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ లాలం భవాని భర్త లాలం భాస్కరరావు (65) అనారోగ్యంతో మృతి చెందారు. నెల రోజుల క్రితం గుండె శస్త్ర చికిత్స చేయించుకున్న భాస్కర్ రావు విశాఖలోని ఒక ప్రైవేట్ కార్పోరేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పూర్తిగా కోలుకున్నారనే సమయంలో భాస్కరరావు ఈ రోజు మృతి చెందారు. ఎలమంచిలి నియోజకవర్గంలో (మిగతా 2లో)

## వైజాగ్ స్టీల్‌లో ఆత్మనిర్భర్ తొలి అడుగు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆర్ఐఎన్ఎల్‌లో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో, సిఎండి, ఆర్ఐఎన్ఎల్, కల్పతరు, చీఫ్ మెంటార్, కల్పతరు, అతుల్ భట్ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లోని ఉక్కునగరం టౌన్‌షిప్‌లోని కల్పతరు అనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ "సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆన్ ఇండస్ట్రీ 4.0"ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆర్ఐఎన్ఎల్ సిఎండి అతుల్ భట్ మాట్లాడుతూ, ఇది ఆర్ఐఎన్ఎల్‌కే కాకుండా విశాఖ నగరానికి కూడా ఎంతో ముఖ్యమైన రోజు అని అన్నారు. "భారత ప్రభుత్వ ఆత్మనిర్భర్ పథకం యొక్క విజన్ నెరవేర్చడంలో ఈ కేంద్రం కీలకంగా ఉంటుంది. ఈ కేంద్రం 'స్టార్ట్ అప్‌ల'కి అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థను అందిస్తుంది, ఎందుకంటే కస్టమర్‌లు (మిగతా 2లో)

## జగనన్న సురక్ష కార్యక్రమాలలో వాసుపల్లి ముందంజ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 30, 37 వ వార్డ్ సచివాలయాల పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాలలో విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ కుమార్ పాల్గొన్నారు. తాడివీధి కమ్యూనిటీ హాల్ లో 4 సచివాలయాలు, కోడిపందాల వీధి సచివాలయంలో 3 సచివాలయాలలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ కుమార్ మాట్లాడుతూ 30, 37 వ వార్డ్ సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష పథకం కింద వాలంటీర్లు, గృహసారథులు మరియు సచివాలయ సిబ్బంది ద్వారా ప్రతి ఇంటిని సందర్శించి మొత్తం 1542 సమస్యలను గుర్తించి నమోదు చేయగా అందులో 30% పనులు పూర్తి చేసి నేడు లబ్ధిదారులకు సర్టిఫికెట్స్ అందజేసామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తి గా అందేలా చేస్తున్న ఈ జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజల్లో ఈ ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే అర్హులైన ప్రతి ఒక్కరికి మేలు జరిగింది. ఇంకా అర్హులైన ఏ ఒక్కరూ లబ్ధి పొందకుండా (మిగతా 2లో)


**బ్రాహ్మణ అర్చక పురోహితుల ఆత్మీయ సదస్సు**
తేది : 8-7-2023 శనివారం ఉదయం 10 గంటలకు
వేదిక : ఎస్.ఎన్.ఆర్. కళ్యాణ మండపం,
గోశాల జంక్షన్, సింహాచలం (హెచ్.పి.పెట్రోల్ బంక్ పక్కన)
ముఖ్యఅతిథి: శ్రీ జి.వి.ఎల్. నరసింహారావు గారు
గౌరవ రాజ్యసభ సభ్యులు
విషయము : అర్చక, పురోహితుల సమస్యలు, పరిష్కారాలపై అవగాహన సదస్సు
నిర్వాహకులు : శ్రీ సూరంపూడి వీరభద్రరావు బృందం
విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక
ఫోన్ : 9393949345
ఆహ్వానము : విశాఖపట్నం జిల్లాలోని అర్చకులు, పురోహితులు, బ్రాహ్మణ పెద్దలు ఈ కార్యక్రమమునకు విచ్చేసి ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు జరుగు ఆత్మీయ సమావేశంలో పాల్గొని మధ్యాహ్న భోజనం స్వీకరించవలసిందిగా ఆహ్వానిస్తున్నాము.
సమన్వయకర్త : శ్రీ వంగూరి గణేశ్వరరావు, ఫోన్ : 9849276884.

## (మొదటి పేజీ తరువాయిలు)

## సకల వర్గాల మనస్సును దోచిన జీవీఎల్



జీవీఎల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న నగర పాత్రికేయ బృందం

జరుపుకుంటారు. తమ వల్ల లాభం పొందిన వారందరి నుండి అదనపు కట్నాలు ఆశించి అనుచరులద్వారా ఆదేశించి వాటిని సంతృప్తిగా స్వీకరించే వరకు చాలామంది నిద్రపోరు. తమనుండి ప్రయోజనంపొంది, ఇటువంటి ఉత్సవాలలో తిరిగి చూడనివారికి ఎర్ర టిక్కులు పెట్టిన నాయకులు కూడా చాలామందే ఉన్నారు. వచ్చిన వారికి మంచినీళ్లు కూడా ఇవ్వకుండా కాళ్లు మొక్కించుకొని పంపించేసే రాజకీయ నాయకుల నడుమ గంజాయివనంలో తులసి మొక్కలా రాజ్యసభసభ్యులు జీవీఎల్ నరసింహారావు తన సుగుణాలను చాటుకున్నారు.

*గురువారం మన రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు 60వ సంవత్సరంలో ప్రవేశించారు. ఈ సందర్భంగా సొంత సొమ్ముతో ఆయన ఒక బహిరంగ సభను నిర్వహించారు. తనకు సన్మానం చేయించుకోకుండా కేవలం వేద పండితులచే నేలపై కూర్చొని ఆశీర్వాదం పొంది అతిథులను ఘనంగా సత్కరించారు. జన్మదినోత్సవాలలో నూతన అధ్యాయానికి తెరతీశారు.*

సుమారు 500 మంది అభిమానులను వివిధ రంగాలలో తనకు గల సుపరిచితులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారికి కడుపునిండా కాఫీ, ఫలాహారాలు అందించారు. వివిధ కుల, వర్గాలకు చెందిన సామాజికనాయకులను, కళాకారులను, సేవారంగతత్పరులను సుమారు 30 మందిని వేదికపైకి ఆహ్వానించి వారి సేవానిరతిని, ప్రతిభాపాటవాలను వివరించి వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం వారి స్పందనను కూడా అంతే ఓపికతో సభికులంతా వినేలా అవకాశం కల్పించారు.

*జీవీఎల్ నరసింహారావుచే సత్కారం పొందినవారిలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామ్‌జీ, పద్మశ్రీ కూటికుప్పల సూర్యారావు, ఆర్ట్ ఆఫ్ లీవింగ్ శంకర నారాయణ, విశాఖ సమాచారమ్ అధినేత సూరంపూడి వీరభద్రరావు, తూర్పుకాపు నాయకులు గొర్లె శ్రీనివాస్ నాయుడు, మత్స్యకార సామాజిక నాయకులు జానకీరామ్, స్టీల్‌ప్లాంట్ అధికారుల సంఘం నేత ప్రసాద్ మరియు శ్రీనివాస్ నగర కాపు సంఘం నాయకులు రామజోగి, బీసీ సంఘం నాయకులు, గాయత్రీ స్కూల్ అధినేత కొణతాల శ్రీనివాస్, పద్మశాలి సామాజిక నాయకులు పప్పు రాజారావు, డాక్టర్ కళ్యాణి, ఆంధ్ర విశ్వవిద్యాలయ కార్మిక సంఘ నేత డాక్టర్ గొట్టుబోయిన రవికుమార్, యాదవ సమస్యల పోరాటయోధుడు కోన గురువయ్య, మాజీ సైనికాధికారి, అఖిలభారత మాజీ సైనికుల సంఘం నాయకులు చంద్రశేఖర్, చిరుధాన్యాల స్వయం ఉపాధి వ్యాపారి పద్మ, ఏపీ శిష్టకరణ సంఘం అధ్యక్షులు పోలు మహంతి ఉమామహేశ్వరరావు, ప్రజాకవి దేవిశ్రీలు సత్కారం పొందినవారిలో ఉన్నారు.*

గాజువాక భాజపా నాయకులు కరణం రెడ్డి నరసింగరావు, బీజేపీ నగర అధ్యక్షులు రవీంద్రరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమారరాజు, విశాఖ దక్షిణ నియోజకవర్గ భాజపా కన్వీనర్ కొప్పాల రామ్‌కుమార్, చిత్ర నిర్మాత కంచర్ల అచ్యుతరావు, సామాజిక వేత్త రూపాకుల రవికుమార్, బీజేపీ నాయకులు ప్రకాష్‌రెడ్డి, రామ్‌కుమార్, వర్మ, రాక్‌డేల్ హోటల్ అధినేత వెంగమాంబ శ్రీనివాస్ తదితర నగర పౌరులు, మాజీ సైనికులు ప్రఖ్యాత హిందీ జర్నలిస్ట్ రాఘవేంద్ర మిశ్రా, అనకాపల్లి యువజన నాయకులు గంటి రవికుమార్, సీనియర్ జర్నలిస్టులు నిష్టల శ్రీనివాస్, భగవాన్, కోటేశ్వరరావు, జగన్మోహన్, కనకారావు, హరీష్, సుధాకర్ తదితరులు జీవీఎల్ నరసింహారావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు రోటరీ బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తదానం చేశారు. కిక్‌బాక్సింగ్ సంస్థ యువకులు ఈ రక్తదానాన్ని అద్భుతంగా నిర్వహించారు.

జీవీఎల్ నరసింహారావు వ్యక్తిగత కార్యదర్శి కె.శ్రీనివాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా తీర్చిదిద్దారు. ఆయన వ్యక్తిగత సిబ్బంది ప్రసాదరాజు, వంశీ, సుబ్రహ్మణ్యం అతిథులను ఆదరించి కార్యక్రమం దిగ్విజయం అయ్యేందుకు కృషిచేశారు.

ఈ సందర్భంగా విశాఖ సమాచారమ్ ప్రతినిధి గుజ్జం కనకారావు రక్తదానం చేశారు.

### డిసెంబరులోగా విశాఖలో ఇళ్ల నిర్మాణం పూర్తికావాలి: సీఎం

కాలనీల్లో వాణిజ్య సముదాయాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. టిడ్కో ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు సీఎం అంగీకారం తెలిపారు.

## మరో కొత్త పార్టీ

ప్రజా చైతన్య వేదిక నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా గుంటూరు విజయవాడ జాతీయ రహదారి ఐక్యత ఆయుధంగా కలిసి పోరాడుదాం రండి. ఈ పోస్టర్ని పత్రితా ముఖంగా విడుదల చేయడం ఈ కార్యక్రమంలో విడుదల చేయడం లక్షలాది గళాలు ఏకమై నినదించే వేదిక తేదీ 23 7 2023 సాయంత్రం మూడు 45 నుంచి 7:00 వరకు వేదిక ప్రజా చైతన్య వేదిక నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా గుంటూరు విజయవాడ జాతీయ రహదారి ఐక్యతే ఆయుధంగా కలిసి పోరాడుదాం రండి .ఈ పోస్టర్ విడుదల కార్ర్యమానికి డాక్టర్ నమ్మి అప్పలరాజు యాదవ్ భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కిల్లాడి అప్పలరాజు గారు భారతీయ యాదవ మహాసభ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అనకాపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, మొల్లి సన్నిబాబు గారు అనకాపల్లి జిల్లా భారతీయ యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్, మాడుగుల నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు. కోన వరాహ వెంకట ఈశ్వరరావు (బాబు) ఏపీ యాదవ సంఘం ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్. కాళ్ళ ఆనంద్ రావు భారతీయ యాదవ మహాసభ పెందుర్తి నియోజకవర్గం అధ్యక్షులు. ఉప్పిలి కనకరాజు గారు, కిలాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### డీఆర్ఎంను కలిసిన ఎమ్మెల్యే గణబాబు

ఎస్‌పి-1ఎ & ఎస్ఎస్1ఈ/బి రెండూ లెవెల్ క్రాసింగ్ ఇప్పటికే లిసబ్‌వేగా మార్చే ప్రక్రియ ప్రారంభించి మళ్ళీ డ్రాయింగ్ మార్పుల కోసం ఆపిన పనులను పునఃప్రారంభించి పూర్తి చేసి ఆ ప్రాంత ప్రజలకుఅందుబాటులో తీసుకురావాలని గణబాబు కోరారు. రైల్వే డి.ఆర్.ఎంని ఎమ్మెల్యే గణబాబుతో పాటు కలిసిన 56-వార్డ్ కార్పొరేటర్ సరగడం రాజశేఖర్, 63-వార్డ్ కార్పొరేటర్ గల్లాచిన్న.

## గుండెపోటుతో లాలం మృతి

కీలకమైన నేతగా, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకు అత్యంత సన్నిహితుడుగా, ఉమ్మడి విశాఖ జిల్లాలో వ్యవహరించారు. భాస్కరరావు మృతితో తెలుగుదేశం పార్టీతో పాటు ఆయన అభిమానుల్లో తీవ్ర నిరాశ వ్యక్తం అవుతోంది. రాంబిల్లి మండలం లాలంకోడూరులో గల ఆయన స్వగృహం వద్ద అభిమానుల సందర్శనార్థం గురు, శుక్రవారాలు పార్థివ దేహాన్ని ఉంచి అంత్యక్రియలు నిర్వహించడానికి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు.

**లాలం భాస్కర్ రావు మృతి పట్ల మంత్రి అమర్నాథ్ దిగ్భ్రాంతి**

విశాఖ జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ లాలం భవాని భర్త, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు లాలం భాస్కరరావు మృతి పట్ల రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భాస్కర్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని, అతని కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మంత్రి అమర్నాథ్ కోరారు.

**తెలుగుదేశం నేత లాలం భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గంటా**

విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లాలం భాస్కర రావు భౌతికకాయాన్ని మాజీ మంత్రి విశాఖ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు గురువారం సందర్శించి నివాళులు అర్పించారు . ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడుపల్లా శ్రీనివాస్ , కార్పొరేటర్ పీలా శ్రీనివాస్ , తెలుగుదేశం పార్టీ నాయకులు గండి బాబ్జీ ,ప్రగఢ నాగేశ్వరావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ భాస్కర్ రావు భౌతిక సందర్శించి నివాళులర్పించారు.

## వైజాగ్ స్టీల్‌లో ఆత్మనిర్భర్ తొలి అడుగు

సమస్యల ప్రకటనలు అందించారు, రిస్క్ సీఓఈ ద్వారా కవర్ చేయబడుతుంది, ఎస్‌టిపిఐ నుండి మౌలిక సదుపాయాల పరంగా బ్యాకప్ మద్దతు, ఏయూ & ఐఐఎం-V నుండి అకడమిక్ సహాయం మరియు సాంకేతిక మద్దతు ప్రఖ్యాత సంస్థలు నుండి ఈ కల్పతరు సెంటర్ ద్వారా లభిస్తాయని .", అతుల్ భట్ అన్నారు.

ఈ కేంద్రం నుండి "యునికార్న్" సంస్థలు రాగలవని ఆశిస్తూ, రాబోయే దశాబ్దంలో భారతదేశం గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ ద్వారా భారీ పెట్టుబడితో ఉక్కు సామర్థ్యాన్ని మరో 150 మిలియన్ టన్నులకు పెంచుతుందని అతుల్ భట్ చెప్పారు. స్టార్టప్ ఉక్కు పరిశ్రమ సమస్యకు సమర్థవంతమైన పరిష్కారాన్ని అందించడం ద్వారా తమ పెట్టుబడులపై రాబడి భారీగా ఉంటుంది ఉంటుందని ఆయన తెలిపారు

"ఏపీ రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ & స్కిల్‌సెట్ ఎవరికీ రెండవది కాదు" అని అతుల్ భట్ అభిప్రాయపడ్డారు మరియు ఈ కేంద్రం ప్రారంభంతో మనమందరం ఉక్కు పరిశ్రమలో డిజిటల్ పరివర్తన యొక్క కొత్త ప్రయాణాన్ని ప్రారంభించినందుకు అతుల్ భట్ తన విశ్వాసం మరియు ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

ఈ ప్రాజెక్ట్‌తో వైజాగ్ ఇండస్ట్రీ 4.0 స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చెందుతుంది, ప్రత్యక్ష & పరోక్ష ఉత్పత్తి మరియు వైజాగ్ ఎకానమీ వృద్ధి చెందుతుంది.

### జగనన్న సురక్ష కార్యక్రమాలలో వాసుపల్లి ముందంజ

మిగిలిపోకూడదనే ఉద్దేశ్యంతో కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా, లంచాలకు, వివక్షకు తావులేకుండా నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ ఫలాలు ఈ ప్రభుత్వం అందజేస్తోందన్నారు. సర్టిఫికేట్స్ పరంగా, పథకాలు పరంగా సమస్య ఉంటే దాన్ని జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పరిష్కరిస్తారని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం క్యాంపుల్లో దాదాపు11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. అందులో భాగంగా కులం, ఆదాయం, జనన ధృవీకరణ, వివాహం, ఫ్యామిలీ మెంబర్, డెత్, బియ్యం కార్డులు, కుటుంబాల విభజన, సీసీఆర్సీ, మ్యుటేషన్లు, ఫోన్ నంబర్లకు ఆధార్ లింకేజి సర్టిఫికెట్లు ఇవన్నీ ఎటువంటి ఫీజు లేకుండా ఉచితంగా అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమం జోనల్ కమీషనర్ -4 శివప్రసాద్, తహాశీల్దార్ ఆనంద్ కుమార్, ఉప తహాశీల్దార్ చేతన్, ఏపిడీ పుణ్యవతి, ఈఈ రమణమూర్తి, 30 వ వార్డ్ కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం , 37 వ వార్డ్ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, 35 వ వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు, RO & సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహ సారదులు, పలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

### 'కెనరా రోబెకో మల్టీ క్యాప్ ఫండ్' ను లాంచ్ చేసిన కెనరా రోబెకో

**ముంబయి, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలో ఎన్నో అద్భుతమైన మ్యూచ్యువల్ ఫండ్స్ ఉన్నాయి. వాటిల్లో రెండో అతి పురాతన మ్యూచ్యువల్ ఫండ్ కెనరా రోబెకో మ్యూచ్యువల్ ఫండ్. అలాంటి ఈ పురాతన మ్యూచ్యువల్ ఫండ్ ఇవాళ కెనరా రోబెకో మల్టీ క్యాప్ ఫండ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది ఈక్విటీ మార్కెట్ల యొక్క అత్యంత విలువైన ప్రయోజనాలను పెట్టుబడిదారులకు అందించేందుకు ఉద్దేశించబడింది. అంతేకాకుండా లార్జ్, మిడ్ మరియు స్మాల్ క్యాప్ స్టాక్‌లలో వైవిధ్యభరితమైన పెట్టుబడుల ద్వారా దీర్ఘకాలిక మూలధనాన్ని పెంచుకునేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది.

ఇప్పుడు కొత్తగా ప్రకటించిన ఈ ఫండ్ ద్వారా వచ్చిన మొత్తాన్ని .. వివిధ మార్కెట్ క్యాపిటలైజేషన్‌ల కంపెనీల్లో పెట్టుబడులు పెడతారు. తద్వారా పోర్ట్ ఫోలియో యొక్క పనితీరును రూపొందించడంలో సహాయపడవచ్చు. ఇది పోర్ట్ ఫోలియో ప్రమాదాన్ని తగ్గించడంలో ఎంతగానో సహాయపడుతుంది.


# శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

# కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.

మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.

అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)

9-3-16, పిఠాపురం కోలని,

విశాఖపట్నం- 530003

ఫోన్: 8247526179

Compli

# ఈ చిట్కాలతో పంటి నొప్పి



పంటి నొప్పి ఎంత బాధ మనలో అందరికీ అనుభవమే! దంత క్షయం అలాగే వేధించ కుండా అదుపులోకి రావాలంటే, కొన్ని ఆరోగ్య కర మైన చిట్కాలు పాటించాలి.

ఈ ఆరోగ్యక రమైన చిట్కాల తో పంటి నొప్పి నుంచి..!

పంటి నొప్పి ఎంత బాధ మనలో అందరికీ అనుభవమే! దంత క్షయం అలాగే వేధించ కుండా అదుపులోకి రావాలంటే, కొన్ని ఆరోగ్యకరమైన చిట్కాలు పాటించాలి.

పావు టీ స్పూను కొబ్బరి నూనె, పావు టీ స్పూను పసుపు రెండు చుక్కల లవంగ నూనె - చిటికెడు ఉప్పు, తీసు కోవాలి వీటితో ఏం చేయాలంటే?: వీటన్ని టిని గిన్నెలో వేసి కలుపుకోవాలి. టూత్‌బ్రష్ ఈ మిశ్రమంలో ముంచి దంతాలను సున్నితంగా రుద్దాలి. మరీ ముఖ్యంగా పిప్పి పళ్లు ఉన్న చోట ఎక్కువగా రుద్దాలి. తర్వాత 5 నిమిషాలు విరామం ఇచ్చి మళ్లీ బ్రష్‌ను మిశ్రమంలో ముంచిదంతాల నురుద్దు కోవాలి. చివర్లో గోరువెచ్చని నీటితో దంతాలు శుభ్రంచేసుకోవాలి

# వానాకాలంలో ఈ పొరపాట్లు చేయకండి!



వర్షం పడే సమయంలో సాధ్యమైనంత వరకూ ఎక్కడికీ వెళ్లకపోవటం మంచిది. డ్రైనేజీ నీళ్లు వాననీళ్లలో కలసి ప్రవహించినపుడు బ్యాక్టీరియాతో వైరసలు శరీరంలోకి చేరి పలు రకాల సమస్యలు సృష్టిస్తాయి. అందుకే జాగ్రత్తగా ఉండాలి.

వర్షాకాలంలో గొడుగు లేదా రెయిన్‌కోట్‌ను వెంట తీసుకెళ్లాలి.

కరెంటు స్తంభాలు, వైర్లకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా వర్షం పడే సమయంలో రాత్రిపూట ప్రయాణాలను ఆపేయాలి.

వర్షాకాలంలోనే దోమల వృద్ధి ఎక్కువగా జరుగుతుంది. మురికి నీళ్లలో దోమలు గుడ్లు పెట్టకుండా జాగ్రత్త పడాలి. దోమలు ఎక్కువగా ఉన్నాయని కాయిల్స్ పెడతారు. ఇలా చేయటం వల్ల శ్వాస సంబంధ సమస్యలు వచ్చే అవకాశాలెక్కువ. వీటితో పాటు స్ప్రేలు చల్లటం చేస్తుంటారు. ఇవేమీ కాకుండా దోమ తెరలను వాడటం మంచిది.

ఇంట్లో ఉండే స్విచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు విషయంలో జాగ్రత్తలు అవసరం. ఏమాత్రం అలసత్వంగా ఉంటే ఎలక్ట్రిక్ షాక్‌లు కొట్టే అవకాశాలెక్కువ ఉంటాయి.

వర్షాకాలంలో నీళ్లు దప్పికగా లేవని తాగకుండా వదిలేయకూడదు. ప్రతి మనిషికి నీళ్లు అవసరం. అయితే గోరువెచ్చని నీటిని తాగాలి. దీంతో పాటు రోడ్డుపక్కన ఉండే ఆహారాల జోలికి వెళ్లకూడదు. ముఖ్యంగా తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తినాలి.

ఇంట్లో నీటితడి లేకుండా చూసుకోవాలి. చెత్త పేరుకుపోకుండా జాగ్రత్తపడాలి.

# నెయ్యితో చర్మం నిగనిగ...



...చాలా మంది నెయ్యిని ఆహారంలో మాత్రమే ఉపయోగిస్తూ ఉంటారు. కానీ నెయ్యిని చర్మ సౌందర్య రక్షణకు ఉపయోగించటం వల్ల కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు...

..చాలా మంది నెయ్యిని ఆహారంలో మాత్రమే ఉపయోగిస్తూ ఉంటారు. కానీ నెయ్యిని చర్మ సౌందర్య రక్షణకు ఉపయోగించటం వల్ల కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆయుర్వేద నిపుణులు. ఆ ప్రయోజనలేంటో చూద్దాం.. నెయ్యి మన చర్మ పొరలలోకి చొచ్చుకుపోతుంది. దీని వల్ల చర్మం నిగనిగలాడుతూ ఉంటుంది. నెయ్యిలో ఏ, డీ, ఈ, కే విటమిన్లు ఉంటాయి. వీటి వల్ల చర్మం ఆరోగ్యంగా ఉండటానికి అవసరమైన పోషకాలన్నీ లభిస్తాయి.

నెయ్యిని క్రమం తప్పకుండా రాయటం వల్ల చర్మంపై ఉండే మచ్చలన్నీ తొలగిపోతాయి.

పెదవులు ఎండిపోయి.. వాటిపైనున్న చర్మం పొట్టుగ్గా రాలిపోతున్నప్పుడు నెయ్యి రాయటం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుంది. రాత్రి నిద్రపోయే ముందు పెదవులకు నెయ్యి రాస్తే- ఉదయానికి మెత్తగా తయారవుతాయి. ఈ మధ్యకాలంలో ఎక్కువ మంది వాటర్‌ప్రూఫ్ మేకప్‌ను వేసుకుంటు న్నారు. సాధారణంగా ఈ మేకప్‌ను తొలగించటం చాలా కష్టమైన పని. నెయ్యి ద్వారా ఈ మేకప్‌ను సులభంగా తొలగించవచ్చు. వంటింట్లో ఎక్కువగా పనిచేస్తే చేతివేళ్లు గరుగ్గా తయారవుతాయి. అలాంటి వేళ్లకు నెయ్యి రాయటం వల్ల అవి మృదువుగా మారతాయి.

# డ్రై ఫాస్టింగ్

అధిక బరువు తగ్గడం కోసం ఎంచుకునే ఉపవాసాల చిట్టాలోకి మరో కొత్త విధానం వచ్చి చేరింది. అదే డ్రై ఫాస్టింగ్.

అధిక బరువు తగ్గడం కోసం ఎంచుకునే ఉపవాసాల చిట్టాలోకి మరో కొత్త విధానం వచ్చి చేరింది. అదే డ్రై ఫాస్టింగ్. దీంతో ఉండే ఉపయోగాలు, దుష్ప్రభావాలు ఇవే!

అధిక శాతం స్థూలకాయులు అనుసరిస్తున్న డైటింగ్ విధానం ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్. డ్రై ఫాస్టింగ్ కూడా ఇలాంటిదే! అయితే ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్ లో ఉపవాసం కొనసాగే విండో పీరియడ్‌లో డికాక్షన్, నీళ్లు లాంటి ద్రవ పదార్థాలు తీసుకోవచ్చు. అయితే డ్రై ఫాస్టిం గ్‌లో వాటిని కూడా తీసుకోకూడదు. డ్రై ఫాస్టిం గ్‌లో రెండు రకాలుంటాయి.

**సాఫ్ట్ డ్రై ఫాస్ట్:** ఈ ఫాస్టింగ్‌లో ఉన్నవాళ్లు దంతధావనం, స్నానం, ముఖం కడుక్కోవడం కోసం నీళ్లను వాడవచ్చు.

హార్డ్ డ్రై ఫాస్ట్: ఈ ఫాస్టింగ్‌లో ఉన్నవాళ్లు నీళ్లకు దూరంగా ఉండాలి.

**ఉపయోగాలు:** డ్రై ఫాస్టింగ్‌లో నీళ్లను తాగకపోవడం వల్ల శరీరం శక్తిని ఖర్చు చేయడానికి కొవ్వు మీద ఆధారపడుతుంది. నీళ్లు లేకపోవడం వల్ల శరీరంపై పెరిగే ఒత్తిడి మూలంగా జీవక్రియల పనితీరు కోసం శరీరం శక్తిని అందించే వీలున్న ప్రతి అవకాశాన్నీ వినియోగించుకుంటుంది. అలాగే డ్రై ఫాస్టింగ్ వల్ల శరీరంలోని డ్యామేజీ అయిన కణాలు కొత్త కణాలతో భర్తీ అవుతూ ఉంటాయి. ఫలితంగా వ్యాధినిరోధకశక్తి కూడా పెరుగుతుంది. ఈ తరహా ఉపవాసాల వల్ల ఇన్‌ఫ్లమేషన్ తగ్గి, చర్మపు మెరుపు పెరుగుతుంది.

**దుష్ప్రభావాలు:** ఎక్కువ సమయాల పాటు ఉపవాసం ఉండడం వల్ల అలసట ఆవరిస్తుంది. డ్రై ఫాస్టింగ్‌లో నీళ్లకు దూరంగా ఉండడం వల్ల ఆకలి పెరిగి, అవసరానికి మించి ఆహారం తీసుకునే ప్రమాదం కూడా ఉంటుంది. ఏకాగ్రత తగ్గుతుంది. తలనొప్పులూ వేధిస్తాయి. కాబట్టి ఏదైనా వ్యాధి బారిన పడి, కోలుకుంటున్నవాళ్లు, గర్భిణులు, పిల్లలకు పాలిచ్చే తల్లులు డ్రై ఫాస్టింగ్ అనుసరించకూడదు. ఆరోగ్యంగా ఉన్నవాళు సైతం వైద్యుల సలహా తీసుకోకుండా డ్రై ఫాస్టింగ్ అనుసరించకూడదు.

## తాజా పూల మొక్కలు, ప్లాస్టిక్ పూల మొక్కలు వీటిలో ఏవి ఇంటి అలంకరణకు వాడాలి.!





అందం, తాజాదనాన్ని ఇచ్చే పువ్వుల ను ఎక్కడ అలంకరించినా అందం దానంతట అదే వస్తుంది. అయితే ఎలాంటి పూలను అలకరిస్తే ప్రత్యేకంగా కనిపిస్తాయి. పూల అలంకరణ కన్నా పూల మొక్కలు, పూల గుత్తులతో అలంకరించిన ఇళ్ళు మరింత అందంగా కనిపిస్తాయి. అయితే ఎక్కడ ఏది ఉంచితే ప్రత్యేకంగా ఉంటుంది మరింత అందం వస్తుందో కూడా తెలియాలి.మొక్కలు ఆనందాన్ని, ప్రశాంతతను కలిగిస్తాయి. ఇంటి ఇంటీరియర్స్ కోసం ఇంటిని పూలతో అలంకరించడం ఎల్లప్పుడూ మంచి ఆలోచనే. ఇంటిని పూలతో అలంకరించడానికి అనేక అసాధారణ మార్గాలు ఉన్నాయి, పూలు పరిసరాలను ప్రకాశవంతం చేస్తాయి. రంగురంగుల పువ్వుల నుండి సువాసనగల మూలికల వరకు, ఇంటి అలంకరణలో పువ్వులను చేర్చడం వల్ల ఆ ప్రదేశానికి తాజా దనాన్ని, కొత్త రూపాన్ని తీసుకువస్తాయి. అయితే తాజాగా ఉన్నప్పుడు ఎంత అందంగా ఉన్నా కాస్త రెండురోజులు పోతే మాత్రం పూలకున్న అందం తగ్గిపోతుంది. అందుకే అంత మార్చే ఓపికలేనివారు, ప్లాస్టిక్ పూలను ఎంచుకుంటారు. అయితే తాజా వాటికంటే ప్లాస్టిక్ మొక్కలే నయా ట్రెండ్‌గా మారింది.

1. అవి వాడిపోవు, ఎండిపోవు, చనిపోవు కాబట్టి కృత్రిమ మొక్కలు ఎక్కువకాలం పాటు అందంగా ఉంటాయి.

2.అంతేకాదు ఇవి నిజమైన మొక్కలపై అంచుని కలిగి ఉంటాయి.

3. అంతేకాక, వాటికి నీరు పెట్టే పనిలేదు, కత్తిరింపు, ఫలదీకరణం అవసరం లేదు. ఎక్కువ సంరక్షణ, నిర్వహణ లేకుండా అవి సంవత్సరాలుగా చెక్కుచెదరకుండా ఉంటాయి.

4. అందువల్ల, సమయం తక్కువగా ఉన్నవారికి అవి ఇంటికి సరైన ఛాయిస్ గా ఉంటాయి.పూలు, పొదలు, తీగ మొక్కలు ఇంటి పెరట్లో పెంచుకోవచ్చు. ప్రస్తుతం నర్సరీలో రకరకాల మొక్కలు అందుబాటులో ఉన్నాయి. మీ ఇష్టాన్ని బట్టి ఎంపిక చేసుకోవచ్చు. అయితే వీటిని ఇలా సంరక్షించండి.

1. పూల మొక్కలు ఇంటిని చూడటానికి ఆకర్షణీయంగా మారుస్తాయి. వీటిని పెంచుకోవడానికి మట్టి కుండీలు లాంటివి ట్రై చేయండి.

2. మొక్కలకు సరిపడా నీరు పెట్టడం చాలా అవసరం. ఏ మొక్కకు ఎంత నీరుపట్టాలి అనే విషయాన్ని నర్సరీలోనే అడిగి తెలుసుకోవడం ఉత్తమం.

3. మొక్కలు నాటిన వారం రోజులూ నీరు పట్టాలి. రెండోవారంలో రోజు మరుసటి రోజు నీరు పడితే చాలు. మొక్కలు బాగా పెరిగాక వారానికోసారి నీరు పట్టండి. ఈ నిబంధన అన్ని రకాల మొక్కలకు వర్తించదు. కొన్ని మొక్కలకు రోజూ నీరు పట్టాలి.

4. ఎండిపోయిన మొక్కలుంటే వెంటనే తీసేయండి. లేకుంటే అందమైన పూలమొక్కల మధ్యలో అది అందవిహీనంగా కనిపిస్తుంది.


5. వేప నూనె లేదా వేప పిండి కలిపినా లీటర్ నీళ్లను వారానికోసారి పిచికారి చేస్తే మొక్కలకు తెగుళ్లు, వ్యాధులు, పురుగులు పట్టవు.

6. మొక్కలు పెంచేటప్పుడు దానికి ఎటువంటి మట్టి అవసరమో నర్సరీలో అడిగి తెలుసుకోండి.

# అవయవాలు సరిగ్గా పని చేయాలంటే శాఖాహారులు ఇవి తప్పనిసరిగా తీసుకోవాలి!

..మన శరీరంలోని అన్ని అవయవాలు సరిగ్గా పనిచేయాలన్నా.. చిన్న చిన్న ఇబ్బందులు వచ్చినప్పుడు తట్టుకొని నిలబడాలన్నా.. ప్రొటీన్ చాలా ముఖ్యం. మాంసహారులకు ఈ ప్రొటీన్ మాంసం, కోడిగుడ్లు మొదలైన వాటి నుంచి లభిస్తుంది. శాఖాహారులు తినే ఆహారంలో ప్రొటీన్ తక్కువ ఉంటుంది.

.మన శరీరంలోని అన్ని అవయవాలు సరిగ్గా పనిచేయాలన్నా.. చిన్న చిన్న ఇబ్బందులు వచ్చినప్పుడు తట్టుకొని నిలబడాలన్నా.. ప్రొటీన్ చాలా ముఖ్యం. మాంసహారులకు ఈ ప్రొటీన్ మాంసం, కోడిగుడ్లు మొదలైన వాటి నుంచి లభిస్తుంది. శాఖాహారులు తినే ఆహారంలో ప్రొటీన్ తక్కువ ఉంటుంది. అందువల్ల శాఖాహారులను ఈ కింది ఆహారపదార్థాలను తప్పనిసరిగా తినమని




పౌష్టికాహార నిపుణులు సూచిస్తున్నారు.

**గుమ్మిడి గింజలు**

గుమ్మిడిగింజల్లో ప్రొటీన్‌తో పాటుగా ఫైబ ర్, ఓమేగా3 ఫ్యాటీ యాసి డ్స్, ఐరన్ మొదలై నవన్నీ ఉంటా యి. అందువల్లే వీటిని ఉద యం బ్రేక్ ఫాస్ట్‌తో పాటుగా వీటిని కూడా తినమని నిపుణు లు సలహా ఇస్తున్నారు.

**డ్రైఫ్రూట్స్**

జీడిపప్పు, బాదం, కిస్‌మిస్‌లు తినటం వల్ల శాఖాహారులకు పొట్రీన్ లభిస్తుంది. అయితే ఇవి ఎన్ని తినాలనే విషయం లో కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ఇవి ఎక్కువ తింటే ఎక్కువ కేలరీలు వస్తాయి కాబట్టి జాగ్రత్తగా ఆచితూచి తినటం మంచిది.

**తోఫు.**

తోఫును సోయాబీన్ నుంచి తయారుచేస్తారు. 100గ్రాముల తోఫు తింటే ఒక రోజుకు కావాల్సిన ప్రొటీన్ లభిస్తుంది. ఈ మధ్యకాలంలో తోఫును మాంసానికి బదులుగా కూడా వాడుతున్నారు.

**పప్పులు.. తృణధాన్యాలు**

ప్రతి రోజు తినే కందిపప్పు.. పెసరపప్పు..మినపప్పు..శనగపప్పులతో పాటుగా తృణధాన్యాలన్నింటిలోను కూడా ప్రొటీన్లు ఉంటాయి. అందువల్ల వీటిని క్రమం తప్పకుండా ఆహారంలో ఒక భాగం చేసుకోవాలి.

# మెడ కింద, చంకల్లో చర్మం నల్లగా, ఉందా?

...మెడ, చంకల్లో చర్మం నల్లగా ఉంటుంది. దీన్ని వదిలించుకోవడం చాలా కష్టమని అనుకుంటారు. కానీ ఇదేమీ కష్టం కాదండోయ్.. కొబ్బరి నూనెలో కేవలం ఒకే ఒక్క పదార్థం కలిపి రాసుకుంటే

..మెడ కింద, చంకల్లో చర్మం నల్లగా, ఎబ్బెట్టుగా ఉందా? కొబ్బరి నూనెలో ఇదొక్కటి కలిపి రాస్తే చాలు మ్యాజిక్కే..

అందంగా కనిపించడంలో చర్మానిదే ప్రముఖ పాత్ర. మొటిమలు, మచ్చలు లేకుండా చర్మం చాలా క్లీన్ గా ఉండాలని చాలామంది అనుకుంటారు. ఇందుకోసం ఎన్నెన్నో ప్రయోగాలు చేస్తుంటారు. మరికొందరికి మెడ వెనుక, చంకల్లోనూ చర్మం నల్లగా ఉంటుంది. ఈ కారణంగా చాలా మంది అమ్మాయిలు స్లీవ్ లెస్ దుస్తులు, బ్లౌజులు ధరించాలంటే చాలా ఇబ్బంది పడుతుంటారు. నలుగురిలోకి వెళ్ళాలన్నా ఇబ్బంది ఫీలవుతుంటారు. ఈ నలుపు మగవాళ్ళకు కూడా కొన్ని ఇబ్బందులు కలిగిస్తుంది. దీన్ని వదిలించుకోవడం చాలా కష్టమని అనుకుంటారు. కానీ ఇదేమీ కష్టం కాదండోయ్.. కొబ్బరి నూనెలో కేవలం ఒకే ఒక్క పదార్థం కలిపి రాసుకుంటే నలుపంతా పోయి చర్మం తెల్లగా ముత్యంలాగా మెరిసిపోతుంది.





మెడ చుట్టూ చెమట పట్టడం, చర్మసంరక్షణ తీసుకోకపోవడం వల్ల మెడ వెనుక భాగంలో చర్మం నల్లగా మారుతుంది. ఇక చంకల్లో అవాంచిత రోమాలు పెరగడం, వాటిని తొలగించుకునే క్రమంలో చంకల్లో చర్మం కూడా నల్లబడుతుంది. ఈ నలుపు వదిలించుకోవడానికి కొబ్బరి నూనెతో కలిపి ఉపయోగించవలసిన పదార్థం టూత్ పేస్ట్. ఒక చిన్న కప్పులో ఒక చెంచా కొబ్బరినూనె తీసుకోవాలి. ఇందులోకి ఒక చెంచా టూత్ పేస్ట్ వేయాలి. ఇందులోకి అరచెంచా ఉప్పు కలపాలి. ఈ మూడింటిని బాగా మిక్స్ చేసి మెడ, చంకల్లో అప్లై చెయ్యాలి. తరువాత సగం నిమ్మకాయను తీసుకుని నలుపు ఉన్న ప్రాంతంలో రుద్దాలి. పదినిమిషాల సేపు ఇలా రుద్దిన తరువాత శుభ్రమైన నీళ్ళతో కడిగేయాలి. వారానికి ఒకసారి ఇలా చేస్తే 15రోజుల్లోనే ఫలితం కనిపిస్తుంది.

మెడ వెనుక భాగంలోనూ. చంకల్లోనూ నలుపు తొలగించుకోవడానికి పైన చెప్పుకున్న చిట్కా మాత్రమే కాకుండా మరిన్ని గృహ చిట్కాలు ఫాలో కావచ్చు. ఇప్పట్లో ప్రతి ఇంట్లో కలబంద మొక్క తప్పనిసరిగా ఉంటోంది. ఓ చిన్న కుండీలో అయినా సరే దీన్ని పెంచుకుంటూ ఉంటారు. తాజా కలబంద జెల్ సేకరించి ఆ జెల్ తో చంకల్లోనూ, మెడ వెనుక భాగంలోనూ మసాజ్ చేస్తున్నా మంచి ఫలితం ఉంటుంది. కలబంద గుజ్జులో కాసింత కీరాదోస రసాన్ని కలిపి కూడా వాడచ్చు. ఇది మాత్రమే కాకుండా బంగాళాదుంప కూడా నలుపు వదిలించడంలో సహాయ పడుతుంది. బంగాళా దుంప రసం తీసి ఆ రసాన్ని నలుపు మీద అప్లై చేయాలి. ఇవన్నీ క్రమం తప్పకుండా వాడితే తొందరలోనే మంచి ఫలితం ఉంటుంది.

# తులసి మొక్కకు రోజూ నీళ్ళు పోస్తున్నారా?



ఎండిన తులసి మొక్కను ఎప్పుడూ ఇంట్లో ఉంచకూడదు.

దక్షిణ, నైరుతి మధ్య మండలాన్ని సౌత్ వెస్ట్ జోన్ అంటారు. జీవితంలో అనుకోని ఖర్చులు వచ్చి పడ్డాయంటే దానికి మనం చేసే చిన్న చిన్న వాస్తు తప్పులు కూడా కారణం అంటున్నారు వాస్తు నిపుణులు. మరిలాంటి తప్పిదాలు జరగకుండా అనుకోని ఖర్చులు తొలగిపోయి లక్ష్మీదేవి అనుగ్రహం కలగాలంటే..ఉదయం పూజ సమయంలో తులసి మొక్కను కూడా పూజిస్తూ ఉంటాం. హిందూమతంలో తులసికి చాలా ప్రాముఖ్యత ఉంది. తులసి మొక్కలోని ఆయుర్వేద గుణాలు మనందరికీ తెలుసు. మామూలుగా మన ఇళ్ళల్లో తులసి మొక్కను చూస్తూనే ఉంటాం. ప్రతిరోజు ఉదయం పూజ సమయంలో తులసి మొక్కను కూడా పూజిస్తారు. అయితే వాస్తు శాస్త్రం ప్రకారం తులసికి నీరు పెట్టకూడని రోజులు కొన్ని ఉన్నాయని మీకు తెలుసా.

తులసికి ఎప్పుడు నీళ్ళు సమర్పించకూడదు.

వాస్తు శాస్త్రం ప్రకారం, ప్రతి ఆదివారం, ఏకాదశి, సూర్య, చంద్ర గ్రహణాల సమయంలో తులసికి నీరు సమర్పించకూడదు. అలాగే ఈ రోజుల్లోసూర్యాస్తమయం తర్వాత తులసి ఆకులను తీయకూడదు. అలా చేయడం అపరాధానికి దారి తీస్తుంది. వాస్తు ప్రకారం, గురువారం నాడు తులసి మొక్కకు పచ్చి పాలు పోసి, ఆదివారం తప్ప ప్రతి రోజూ సాయంత్రం నెయ్యి దీపం వెలిగించిన వ్యక్తి ఇంట్లో లక్ష్మీ పరిమళం ఉంటుంది.

ఇది కాకుండా, పొడి (ఎండిన) తులసి మొక్కను ఎప్పుడూ ఇంట్లో ఉంచకూడదు. ఇది అశుభమైనదిగా పరిగణిస్తారు. అలాంటి మొక్కను బావిలో లేదా పవిత్ర స్థలంలో ఉంచి కొత్త మొక్కను నాటాలి. వాస్తు శాస్త్రంలో ఈ చిట్కాలను అనుసరించడం వల్ల ఖచ్చితంగా ప్రయోజనం పొందుతారు.

# ఇంటికి రంగులతోనే అందం!



నూతనంగా నిర్మించుకున్న ఇల్లు మరింత ఆకర్షణీయంగా కనిపించాలంటే నాణ్యమైన, నప్పే రంగులు ఎంచుకోవాలి.

ముఖ్యంగా ఇంటి ఏలివేషన్‌ను బట్టి రంగులు డిజైన్ చేసుకోవాలి. ప్రస్తుతం కంప్యూటర్ గ్రాఫిక్స్..నూతనంగా నిర్మించుకున్న ఇల్లు మరింత ఆకర్షణీయంగా కనిపించాలంటే నాణ్యమైన, నప్పే రంగులు ఎంచుకోవాలి. ముఖ్యంగా ఇంటి ఏలివేషన్‌ను బట్టి రంగులు డిజైన్ చేసుకోవాలి. ప్రస్తుతం కంప్యూటర్ గ్రాఫిక్స్ టెక్నాలజీ అందుబాటులో ఉంది. ఇంటి ఫొటోను తీసి ఆ టెక్నాలజీ సహాయంతో ఏయే రంగులు సూటవుతాయో తెలుసుకోవడం చాలా సులువు. అయితే టెక్చర్ పెట్టుకుంటారా? స్టోన్ క్లాడింగ్ చేయించుకుంటారా? అనేది ముందు నిర్ణయించుకోవాలి. రోమ్ లుక్, ఇటాలియన్ లుక్, స్పెయిన్ లుక్... ఇలా ఏది నప్పుతుందో కంప్యూటర్ సహాయంతో డిజైన్ చేసుకోవచ్చు. ప్రస్తుతం కంపెనీ ప్రతినిధులు వచ్చి ఏ పెయింట్ ఎలా ఉంటుందో వచ్చి శాంపిల్స్ చూపిస్తున్నారు. వాళ్ల సహకారం తీసుకోవచ్చు.

నిర్మాణం పూర్తయ్యాక మొదటి కోట్ ప్రైమర్ వేయాలి. అది కూడా బ్రిటిష్ పెయింట్ వేసుకుంటే మంచిది. తరువాత వాల్ పుట్టీ రెండు సార్లు పెట్టించాలి. 107 సాండ్ పేపర్ కొట్టాలి. ఈ పనిపూర్తయిన వెంటనే పెయింట్ వేయకూడదు. వారం రోజుల పాటు వదిలేయాలి. తరువాతే పెయింట్ పని ప్రారంభించాలి. ఏలివేషన్ డిజైన్ చేసుకోవడం వల్లనే కలర్ కాంట్రాస్ట్ తెలుస్తుంది. కలర్ మాత్రమే కాకుండా సరైన ప్రదేశంలో లైటింగ్ ఏర్పాటు చేసుకోవడం వల్ల ఇంటికి తగిన అందం వస్తుంది.

నాలుగు రోజులు వర్షాలు కురిస్తే ఇంటి గోడలపై నల్లటి గీతలు కనిపిస్తుంటాయి. ఫంగస్ చేరడం వల్ల అలా తయారవుతుంది. యాంటీ ఫంగల్ ప్రాపర్టీస్ ఉండే పెయింట్స్ వేయడం వల్ల ఆ సమస్య రాకుండా ఉంటుంది. తక్కువ ధరలో లభించే పెయింట్స్ ఎంచుకోకూడదు. ముఖ్యంగా బయటి గోడల (ఎక్స్‌టీరియర్)కు వేసే రంగులు నాణ్యమైనవిగా ఉండాలి. ల్యామినేటెడ్ పెయింట్స్ ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. కొంచెం ఖరీదైనా వాటిని ఎంచుకుంటే ఇల్లు ఆకర్షణీయంగా కనిపించడంతో పాటు సురక్షితంగా ఉంటుంది. ఇక గేటుకు చాలామంది రెడ్ ఆక్సైడ్ వేస్తారు. అది కాకుండా జింక్ ఆక్సైడ్ వేయాలి. ఇది యాంటీ రస్ట్ ప్రూఫ్ టెక్నాలజీతో తయారైనది కాబట్టి తుప్పు పట్టడాన్ని నిరోధిస్తుంది.

# చిమ్మటలు తొలగించే అద్భుతమైన చిట్కాలు..

వర్షాకాలం కోసం కీటకాల సమస్య సిరీస్ కింద, ఈ రోజు మేము మీకు లైట్ల చుట్టూ తిరిగే కీటకాలను వదిలించుకోవడానికి కొన్ని మార్గాలను చెప్పబోతున్నాము.

ఇంట్లో చిమ్మటలను వదిలించుకోవడం ఎలా: వర్షాకాలంలో అనేక రకాల సమస్యలు తెరపైకి వస్తాయి. అందులో ఒకటి కాంతి చుట్టూ తిరిగే కీటకాలు మరియు చిమ్మటలు. కొన్నిసార్లు వాటిని వదిలించుకోవటం చాలా కష్టం అవుతుంది. అందుకే వర్షాకాలం కోసం కీటకాల సమస్య సిరీస్ కింద, ఈ రోజు మేము మీకు లైట్ల చుట్టూ తిరిగే కీటకాలను వదిలించుకోవడానికి కొన్ని మార్గాలను చెప్పబోతున్నాము, వీటిని అవలంబించడం ద్వారా మీరు నిమిషాల్లో ఈ సమస్యను వదిలించుకోవచ్చు. ఈ ధారావాహిక యొక్క మునుపటి కథనంలో, ఇంట్లో సందడి చేసే ఈగలను వదిలించుకోవడానికి మార్గాల గురించి మేము మీకు చెప్పాము. ఈ క్రమంలో లైట్ల చుట్టూ తిరుగుతున్న కీటకాలు, చిమ్మటలను ఎలా వదిలించుకోవాలో తెలుసుకోండి.

సాయంత్రం కిటికీలు మరియు తలుపులు మూసివేయండి

సాయంత్రం లైట్లు వెలిగించే ముందు, ఇంటి కిటికీలు మరియు తలుపులు మూసివేసి, ఆ తర్వాత మాత్రమే ఇంటి లోపల లైట్లు వేయండి. ఎందుకంటే చిమ్మటలు కాంతి చుట్టూ తిరుగుతాయి. అందుకే ఇంట్లో లైట్లు వేసే ముందు తలుపులు, కిటికీలు ఖచ్చితంగా మూసేయండి. దీంతో వారు ఇంట్లోకి ప్రవేశించలేరు.

## విద్యార్థులకు విజ్ఞానం

- తాబేలు సంరక్షణ ప్రాజెక్ట్ ఎప్పుడు ప్రారంభించబడింది? - 1975
- టైగర్ కన్జర్వేషన్ ప్రాజెక్ట్ ఎప్పుడు ప్రారంభించబడింది? - 1973లో
- ఏ చెట్టును పర్యావరణ సంక్షోభంగా పరిగణిస్తారు? - యూకలిప్టస్
- ట్రిక్స్టర్‌లో ఏ రకమైన అడవులు కనిపిస్తాయి? - భూమధ్యరేఖ వర్షారణ్యం
- సెంట్రల్ ఎడారి ప్రాంత పరిశోధనా సంస్థ ఎక్కడ ఉంది? - జోధ్‌పూర్ రాజస్థాన్
- మాంట్రియల్ ప్రోటోకాల్ దేనికి సంబంధించినది? - 1987లో ఓజోన్ పొర రక్షణ నుండి
- వియన్నా ఒప్పందం దేనికి సంబంధించినది? - 1985 ఓజోన్ పొరకు సంబంధించినది
- క్యోటో ప్రోటోకాల్ ఒప్పందం ఏ సంవత్సరంలో అమలు చేయబడింది? - 2005లో
- ఎర్త్ సమ్మిట్ ఎప్పుడు జరిగింది? - 1992లో
- ఎర్త్ సమ్మిట్ ఏ నగరంలో నిర్వహించబడింది? - రియో డి జనీరో
- జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకోవాలని ఏ సదస్సులో ప్రకటించారు? - స్టాక్‌హోమ్ కాన్ఫరెన్స్ 1972
- టైగర్ మ్యాన్ ఆఫ్ ఇండియా అని ఎవరిని పిలుస్తారు? - కైలాష్ సంఖ్లా
- భారతదేశంలో హరిత విప్లవ పితామహుడిగా ఎవరిని పరిగణిస్తారు? - డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్
- భారతదేశంలో జీవావరణ శాస్త్ర పితామహుడు ఎవరు? - డాక్టర్ రామ్‌దేవ్ మిశ్రా
- చిప్కో ఉద్యమ పితామహుడు ఎవరు? - సుందర్‌లాల్ బహుగుణ
- ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు? - 16 సెప్టెంబర్
- ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు? - మార్చి 3న
- ఎర్త్ డే ఎప్పుడు జరుపుకుంటారు? - 22 ఏప్రిల్
- ఆమ్ల వర్షానికి ఏ వాయువులు ప్రధానంగా కారణమవుతాయి? - $SO_2$ & $NO_2$
- లైకెన్లు ఏ పర్యావరణ కాలుష్యానికి సూచికగా పరిగణించబడతాయి? - వాయుకాలుష్యం

# పేదల క్షేమం కోసమే జగనన్న 'సంక్షేమం'



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పేద ప్రజల క్షేమాన్ని కాంక్షించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. అనకాపల్లి మండలం గొలగాం గ్రామంలో గురువారం ఎంపీపీ గొర్లి సూరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ గ్రామంలో ప్రతి ఒకరు తమకు అందుతున్న ప్రభుత్వ పథకాల పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని సాంకేతిక కారణాలవల్ల పథకాలు అందని వారు తమ సమస్యను మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడిన ఆయన అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ గ్రామంలోమౌలిక సదుపాయాల విషయంలో చేపట్టిన వలసిన పనులు ఏమైనా ఉంటే వాటిని త్వరితగతిన ప్రారంభించి, పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ గ్రామానికి చెందిన కోరుబిల్లి నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. మంత్రి అమర్నాథ్ అతనిని పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని చికిత్స నిమిత్తంఅవసరమైన మొత్తాన్ని ప్రభుత్వం నుంచి అందించే సాయం చేస్తానని చెప్పారు. ఈ గ్రామంలో గొంతిన మోహన్ సాయి పుట్టుకతోనే అంగవైకల్యంతో బాధపడుతున్నాడు. 11 ఏళ్ళ వయసున్న సాయికి 90 శాతం వైకల్యం ఉన్నట్టు ప్రభుత్వం సర్టిఫికెట్ మంజూరు చేసింది. సాయి తల్లిదండ్రులు మంత్రి అమర్నాథ్ వద్దకు వచ్చి తమ బిడ్డకు 100 శాతం అంగవైకల్యం ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం కావాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాగా ఈ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వందలాది మంది మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.ఈ గ్రామాల్లో 10.30 లక్షల రూపాయలతో నిర్మించిన 20 కిలో మీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్ ను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఈ గ్రామంలో ఆరు లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లకు మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు.



ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే నేడు గ్రామాలలో సమస్యలు చాలా వరకు పరిష్కారం అయ్యాయని, గడపగడపకు వెళ్ళినప్పుడు ప్రజలలో కనిపిస్తున్న ఆనందం, ప్రభుత్వం పట్ల వారు చూపుతున్న విశ్వాసం తమకెంతో ఆనందాన్నిస్తోందని అన్నారు. స్వతంత్రం వచ్చిన తర్వాత దేశంలో ప్రజలను మెప్పించింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. ప్రభుత్వ పథకాలలో కమిషన్లు తీసుకోకుండా ఆయా మొత్తాలను నేరుగా ప్రజలకు అందజేస్తున్నందువలన వారిలో ప్రభుత్వం పట్ల నమ్మకం కలిగిందని అమర్నాథ్ చెప్పారు. అనకాపల్లి నియోజకవర్గంలో గ్రామాలన్నీ సుభిక్షంగా ఉన్నాయంటే తమ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలే కారణమని ఆయన చెప్పారు. ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి దాన్ని తూ.చా తప్పకుండా అమలు చేశారని వచ్చే ఎన్నికల్లో కూడా జగన్మోహన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించి ప్రజలు మరింత మెరుగైన జీవితం కోసం బంగారు బాటలు వేసుకోవాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.

# ఈనెల 14 ,15 తేదీల్లో జరుగు కరాటే పోటీల బ్రోచర్ ను ఆవిష్కరించిన రత్నాకర్





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం లో ఉన్న వివి రమణ రైతు భారతి కళ్యాణ మండపంలో ఈనెల 14 ,15 తేదీలలో సోటోకాన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్, నాయుడు సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ డీఆర్కె కప్ పోటీల బ్రోచర్ ను వైసిపి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకుడు దాడి రత్నాకర్ఆవిష్కరించారు. అలాగే ఛాంపియన్షిప్ ట్రోఫీ నీ కూడా రత్నాకర్ ఆవిష్కరించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో రత్నాకర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆత్మ రక్షణ కోసం ముఖ్యంగా మహిళలు కరాటే విద్యను అభ్యసించాలని అన్నారు. కరాటే విద్య నేర్చుకోవడం వల్ల ప్రతి ఒక్కరిలో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని అన్నారు. అనకాపల్లి జిల్లా కేంద్రంగా అనకాపల్లిలో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు. నాయుడు సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీలు అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ పి యం డి నాయుడు ఎంతో ప్రతిష్టాకరంగానిర్వహిస్తున్నారని తెలిపారు. గత ఏడాది ఇదే తేదీల్లో స్థానిక రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో పోటీలు నిర్వహించామని అన్నారు. కరాటే పోటీల నిర్వహణకు తమకు అండదండలుగా నిలుస్తున్న రత్నాకర్ జన్మదినోత్సవం పురస్కరించుకొని ఈ పోటీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అనకాపల్లి జిల్లా ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న ఈ పోటీలు ప్రతి సంవత్సరం కూడా నిర్వహించాలని సంకల్పించామని అన్నారు. 15వ తేదీన జరుగు ముగింపు పోటీలకు ప్రముఖ చలనచిత్రం నటులు, కరాటే అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ సుమన్ తల్వార్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. టిఈశ్వరరావు ,కే శివ ఈ పోటీలకు ఆర్గనైజర్లుగా వ్యవహరిస్తున్నారని వీరు అంతర్జాతీయ కరాటే పోటీల్లో పాల్గొని మన జిల్లాకు పతకాల పంట పండించారన్నారు . కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు నాయుడు మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల నుండి ఈ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో క్రీడాకారులు పాల్గొంటున్నారని అన్నారు. క్రీడాకారులకు వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. రత్నాకర్ తమ అసోసియేషన్కు వెన్నుదన్నుగా నిలబడి సంస్థ నిర్వహించే కార్యక్రమాలకు సహకరిస్తున్నారన్నారు. వైసిపి 80 వార్డు ఇన్చార్జి కొణతాల భాస్కర్ మాట్లాడుతూ ఈ పోటీల్లో 400 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. రత్నాకర్ జన్మదిన సందర్భంగా ప్రతిష్టాకరంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ బాబి 81 వ వార్డు ఇన్చార్జ్ పీలా రాంబాబు, కరాటే అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు హేమంత్ ఎస్ కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## జగనన్న సురక్ష కార్యక్రమం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



పరవాడ, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బొద్దపు చిన్నారావు గురువారం పరవాడ మండలం బొద్దపు వానిపాలెం పంచాయితీలో ఇంటి ఇంటికి వెళ్ళి . జగనన్న సురక్షత సంభందించిన పథకాలు ప్రతియొక్కరు సద్వినియోగం చేసుకోవాలని మరియు పథకాల తాలూకా వివరాలు ప్రజలకు తెలయజేస్తు సమస్యను నమోదు చేసుకొని మరియు ప్రజల యొక్క కష్టనష్టాలు తెలుసుకొని వారికి సరైన దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడశెట్టి వెంకటరమణ, 4వ వార్డు సభ్యులు బొద్దపు అప్పారావు, కంచిపాటి భాస్కరరావు, చిత్తూరు రాజాబాబు, నెల్లి శ్రీనివాసరావు, బొద్దపు అప్పలరాజు, ఈ భోనంగి పంచాయతి సెక్రటరి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

## 'భీశెట్టి రామారావు' ఆశయాల సాధనే లక్ష్యం

### హనూస్ ఫిలిమ్ ఫ్యాక్టరీ సీఈవో హను




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 'భీశెట్టి రామారావు' ఆశయాల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు హనూస్ ఫిలిమ్ ఫ్యాక్టరీ సీఈవో భీశెట్టి హనుమంతురావు తెలిపారు. రైతు రాజు రామారావు చారిటబుల్ ట్రస్ట్ అధినేత భీశెట్టి రామారావు జయంతిని పురస్కరించుకొని నగరంలోని ఒక హెూటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అభాగ్యుల ఆశాదీపం, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధిగా మా తండ్రి భీశెట్టి రామారావు పేరుగాంచారన్నారు. ఆయన 200 పైగా పేద జంటలకు వివాహాలు చేశారన్నారు. అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పేదల పక్షపాతిగా ఉండేవారన్నారు. ఆయన ఆశయాల సాధించేందుకు కృత నిశ్చయంతో ఉన్నానని తెలిపారు. హనూస్ ఫిలిం ఫ్యాక్టరీ ద్వారా ఎంటర్టైన్మెంట్, సెలబ్రిటీ కోఆర్డినేటర్ గా ఆంధ్రప్రదేశ్ లో మొదటి స్థానంలో ఉన్నానని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఈవెంట్స్ చేశానని, వైజాగ్లో 80 శాతం షాప్స్ ఓపెనింగ్స్ హనూస్ ఫిలిం ఫ్యాక్టరీ ద్వారా చేశానన్నారు. సైమా, ఫిలిమ్ ఫేర్, మా టీవీ, సీసీసీ, సీసీఎల్, టీఎస్ఆర్ ఆల్ ఫంక్షన్స్ బర్త్డే, అవార్డు ఫంక్షన్స్, విశాఖ ఉత్సవాలు, 31ఫస్ట్ లైవ్ షోస్ ఇప్పటి వరకు చేశామన్నారు. ఆల్ షోరూమ్ ఓపెనింగ్స్, సినీ షూటింగ్స్ ఆల్ ప్లాట్‌ఫామ్స్ సంబంధించిన ఈవెంట్స్ హనూస్ ఫిలిమ్ ఫ్యాక్టరీ చేసిందన్నారు. ప్రో కబడ్డీ కూడా ఆర్గనైజ్ చేశామన్నారు.

# ఘనంగా బాబు జగజీవన్ రామ్ 37వ వర్ధంతి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతి పురస్కరించుకొని 80 వ వార్డు అరుంధతి నగర్ లో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడని, సంఘ సంస్కర్త, రాజకీయ వేత్త, వెనుకబడిన వర్గాల నుండి వచ్చారని, బాబూజీగా పేరుగాంచారని నాగ జగదీష్ అన్నారు. గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారని, మహాత్మా గాంధీ నిర్వహించిన సత్యాగ్రహంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో చురుగ్గా పాల్గొని రెండుసార్లు జైలు శిక్ష అనుభవించారని, భారత రాజ్యాంగ పరిషత్ నందు దళితుల హక్కుల కోసం వాదించారని, ఉప ప్రధానిగా, కార్మిక మంత్రిగా పదవులు అలంకరించి అందరికీ ఆదర్శంగా నిలిచారని ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా మనమంతా కృషి చేయాలని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సూరే సతీష్ బోడి వెంకట్రావు మల్ల గణేష్ సాలాపు నాయుడు కర్రి మల్లేశ్వరరావు దాడి అప్పారావు బుద్ధ శ్రీనివాసరావు విల్లూరి రమణబాబు అండిబోయిన శేషు షేక్ రియాజ్ సరిసా నాగు బుద్ధ మహాలక్ష్మి నాయుడు కుప్పిలి జగన్మోహన్, బర్నికాని శ్రీనివాసరావు ,పెంటకోట చంద్ర బుద్ధ విశ్వనాథం పెంటకోట వరప్రసాద్ బుద్ధ భువనేశ్వరరావు పెట్ల సత్యనారాయణ బ సూరిశెట్టి నూక శివ అప్పారావు విల్లూరి సత్తిబాబు పెట్ల నాగేశ్వరరావు కొల్లి రాజు ములకాలపల్లి చిన్న తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించండి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంల విద్యుత్ కోతలు, లో వోల్టేజ్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణం ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజాసంఘాల నాయకులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే రాజశేఖర్ కి మెమోరాండం అందజేశారు. అనకాపల్లి పట్టణంలో లో ఓల్టేజీ విద్యుత్ కోతలు తో పాటు అధిక కరెంటు బిల్లులతో ప్రజలు సతమ సమసమవుతున్నారని ప్రజా సంఘాల నాయకులు విల్లూరి పైడారావు బొట్టా చిన్ని యాదవ్ ఆళ్ల ప్రవీణ్ బొబ్బిలి గోవింద వాసుపల్లి తాతీలు ముగడ అప్పారావు బొడ్డు సోమరాజు అన్నారు. వెంటనే ఆయన స్పందిస్తూ తప్పకుండా పట్టణంలో లోవోల్టేజ్ లేకుండా చర్యలు తీసుకుంటామని అవసరమైతే కొత్త ట్రాన్స్ఫర్సు వేస్తామని కె. రాజశేఖర్ తెలియజేశారు.

# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జగనన్న ప్రభుత్వం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రజల క్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అన్ని వైసిపి అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకుడు దాడి రత్నాకర్ అన్నారు. జీవీఎంసీ 80 వార్డు పరిధిలోని వల్లూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వార్డ్ కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ గురువారం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రత్నాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందించారు. రత్నాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలు సర్టిఫికెట్లు పొందేందుకు పడుతున్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని జగనన్న సురక్ష పథకాన్ని ప్రారంభించారని అన్నారు. ఈ పథకంలో ప్రజలకు అవసరమైన జనన, మరణ, రైస్ కార్డ్, ఆరోగ్యశ్రీ వంటి 11 రకాల సర్టిఫికెట్లను వాలంటీర్లు , సచివాలయ వ్యవస్థ ద్వారా సులభంగా మంజూరు చేయడం కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇదేనా విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆటంకం లేకుండా విద్యార్థుల తల్లి అకౌంట్లో సంవత్సరానికి 15 వేల రూపాయలు జమ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ లెర్నింగ్ ను ప్రోత్సహిస్తూ డిజిటల్ బోర్డులను త్వరలో అందించడం జరుగుతుందని దానికి సంబంధించిన ట్రైనింగ్ డైట్ కళాశాలలో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కొణతాల మురళీకృష్ణ, జీవీఎంసీ కమిషనర్ వెంకటరమణ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీరామ్ మూర్తి, ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ నదియా గొల్లవిల్లి నరసింహారావు, ఎర్ర సింహాద్రి, సిమ్మ మాణిక్యం సిహెచ్ అప్పలనాయుడు, ఎర్ర నాగరాజు, బత్తిన గణేష్, నందరపు శ్రీను, నందారపు ప్రభాకర్, నాగిరెడ్డి రాంబాబు, గొల్లవిల్లి చిరంజీవి,కర్రి అప్పాజీ, కోరుబిల్లి ఆరుద్ర, యల్లపు శ్రీనివాస్, కోటిపల్లి శ్రీను, కొణతాల పరదేశి నాయుడు, పెంటకోట చిన్న, రేపాక ఇంద్ర కుమార్, తణుకు రవి, ఆడారి రవికుమార్, పెంటకోట కోదండపాణి, కోయిలాడ నాగు, అతి సంఖ్యలో నాయకులు కార్యకర్తలు మూడు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతి



గాజువాక, (విశాఖ సమాచారమ్): భారతదేశ మాజీ ఉప ప్రధాని భారత రాజ్యాంగ రచన సభ్యులు మాజీ రక్షణ శాఖ మంత్రి కీర్తిశేషులు శ్రీ బాబు జగ్జీవన్ రామ్ 37 వర్ధంతి సందర్భంగా గాజువాక నియోజకవర్గం లో ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించి ఆయన ఈ దేశానికి చెందిన గుర్తు చేసుకుంటూ పలువురు టిడిపి ముఖ్య నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పులి వెంకటరమణారెడ్డి. రాష్ట్ర పార్టీ నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు. జిల్లా పార్టీ నాయకులు జిల్లా పార్టీ . కార్యదర్శి పెద్దాడ సోమినాయుడు. పాల్తేటి పెంటయ్య వార్డు అధ్యక్షులు 69వ వార్డు అధ్యక్షులు. అలమండ రాజు, 65వ వార్డు రట్టి వాసు, 78 వ వార్డు కొల్లి నాగేశ్వరరావు, 85 వార్డు కర్రి దేసేంద్ర, గాజువాక బీసీ సెల్ అధ్యక్షులు తమరి శివప్రసాద్ ,జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు పరిటాల శ్రీనివాస్, గాజువాక నియోజవర్గ మహిళా నాయకురాలు స్వర్ణ పూడి రాంబాయి, రెడ్డి సంతోష్ తదితరులు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బీకేల్లో రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో వుంచాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ఖరీఫ్ కు సరిపడా వరి విత్తనాలు ఆర్బీకేల ద్వారా రైతులకు పంపిణీచేయాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది. జిల్లాకు 23,387 క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరం కాగా 15,364 క్వింటాళ్ల విత్తనాలు రావడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. దీనితో ప్రయివేటు వ్యాపారుల వద్ద విత్తనాలు అధిక ధరలకు కొనుక్కోవాల్సివుంటుంది.

వర్షాలు కురుస్తుండడంతో వరి విత్తనాల కోసం రైతులు ఆర్బీకేల చుట్టూ తిరుగుతున్నారు. రైతుల డిమాండ్ మేరకు వరి విత్తనాలు అందుబాటులో వుంచాలి. రైతులకు ప్రస్తుతం వున్న అవకాశాలు చేదాటిపోయిన తరువాత విత్తనాలు అందుబాటులోకి తీసుకొచ్చినా ప్రయోజనం వుండదు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వరి విత్తన అవసరాలను దృష్టిలో పెట్టుకొని జిల్లాకు కేటాయింపులు పెంచాలి. రైతుకు సరిపడా విత్తనాలు సబ్సిడీపై ఇవ్వాలి. కౌలు రైతులకు కూడా విత్తన సమస్యలేకుండా రైతు భరోసా కేంద్రాల్లో ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

## రహదారి కోసం 20 ఏళ్లుగా నిరీక్షణ



వజ్రపుకొత్తూరు: శ్రీకాకుళం జిల్లా, వజ్రపుకొత్తూరు మండలంలోని తేరపల్లీ గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్ళుగా సరైన రహదారి కోసం నిరీక్షిస్తున్నారు.

రెయ్యిపాడు నుండి తెరపల్లి గ్రామం, కొండపూరు ను కలిపే రహదారిని తార్ రోడ్ ఏర్పాటు చెయ్యమని గత 20 సంవత్సరాలుగా కీలు.ఈశ్వరరావు, గ్రామ పెద్దలు, యువత, ప్రజలు పోరాటం చేస్తున్నారు, ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ రహదారికి మోక్షం పడటం లేదని, అధికారులు ఓట్లు కోసం మాత్రమే వస్తున్నారని, ప్రభుత్వాలు మారినా ! మా రహదారులు మారలేదని ఈశ్వరరావు అవేదన వ్యక్తం చేశారు. వర్షం వస్తె గర్భిణీ స్త్రీలు బయటకు వెళ్ళడం చాలా కష్టమని, విద్యార్థులు అతికష్టంతో పాఠశాలకు వెళ్తున్నారని, వర్షం పడితే, వచ్చే వరదలకు రహదారి పూర్తిగా కొట్టుకుపోతుందన్నారు. సుమారు రెండు కిలోమీటర్ల వరకు రహదారి ఇలానే ఉంటుందని, ఒక విధంగా నరకం అనుభవిస్తున్నామని గురువారం జరిగిన కార్యక్రమంలో తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి రహదారిని పూర్తి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కర్ని.రవి, కీలు. ఈశ్వరరావు, సంతోష్, ముగి. వేణు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ క్షేత్రం లో శ్రీనివాసునికి పంచామృత అభిషేకాలు



విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రం లో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవేంకటేశ్వరస్వామికి పంచామృత అభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు గావించారు. శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని వేదమంత్రాల నడుమ దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు, చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా శ్రీనివాసునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైకుంఠ నారాయణునికి ప్రత్యేక పూజలు



విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో వైకుంఠ నారాయణునికి ప్రత్యేక పూజలు చేసారు. శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం దేవాలయం అర్చకులు చాణక్య,శ్రీ హర్షల ఆధ్వర్యంలో శ్రీదేవి,భూదేవి సమేత వైకుంఠనారాయణునికి వేదమంత్రాల నడుమ స్నపనము, పంచామృతాభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేసారు. ఈ ఉత్సవంలో ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

## తోబుట్టువుల కోసం దొంగగా మారాడు!

### - పోలీసులు పట్టుకుంటారని ఆత్మహత్యాయత్నం

చెన్నై, : తిరుప్పూరులోని ఓ బనియన్ల కంపెనీ కార్మికుడు తొమ్మిదిమంది చెల్లెళ్లకోసం, వారి పెళ్ళిళ్ల కోసం దోపిడీ దొంగగా మారాడు. అయితే ఆ కార్మికుడు మూడుసార్లు దోపిడీ యత్నానికి పాల్పడినా, మూడుసార్లు పట్టుబడ్డాడు. ప్రస్తుతం జైలులో ఉన్న ఆ కార్మికుడి వద్ద విచారణ జరిపినప్పుడు అతడి శోకపూరిత గాథ వెలుగులోకి వచ్చింది. తిరుప్పూరు పలవంజిపాళయం ప్రాంతానికి చెందిన ముస్తఫా కుమారుడు ఇస్మాయిల్ (30) ఓ బనియన్ల కంపెనీలో కార్మికుడు. అతడికి తొమ్మిది మంది చెల్లెళ్లు ఉన్నారు. వీరిలో కొందరికి వివాహాలు జరిగాయి. మరికొందరికి పెళ్ళిళ్లు జరగాల్సి ఉంది. కుటుంబంలో ఏకైక మగ సంతానం కావడంతో ఇస్మాయిల్ కుటుంబ పోషణతో పాటు తన తోబుట్టువుల పెళ్ళిళ్లు చేసే బాధ్యతను మోయాల్సి వచ్చింది. బనియన్ల కంపెనీ కార్మికుడిగా చాలీచాలని జీతంతో కొట్టుమిట్టాడుతున్న ఇస్మాయిల్ చెల్లెళ్ల పెళ్ళిళ్లు చేయడానికి దోపిడీ చేయాలని అనుకున్నాడు. అనుకున్నదే తడవుగా 2021లో అవినాశిలో ఓ ఇంట్లో ప్రయత్నించి అరెస్టయ్యాడు. ఆరు నెలల జైలు శిక్ష అనుభవించాడు. ఆ తర్వాత 2022లో పెరుమానల్లూరులోని ఇంట్లో మరోసారి యత్నించి స్థానికులకు చిక్కాడు. ఇస్మాయిల్‌ను అందరూ చితకబాది విడిచిపెట్టారు. ఈ నేపథ్యంలో ముచ్చటగా మూడోసారి ఊత్తుకుళి సమీపం తిమ్మనాయకన్ పాళయం శివశక్తినగర్‌లో వడివేలు అనే వ్యక్తికి చెందిన ఇంట్లో సోమవారం రాత్రి చొరబడ్డాడు. కాసేపయ్యాక వడివేలు తిరిగొచ్చి చూసినప్పుడు ఇంటి తలుపులు తెరచి ఉండటం చూసి దిగ్భ్రాంతి చెందాడు. లోపలకు వెళ్ళి చూసినప్పుడు ఇస్మాయిల్ ఓ గదిలో వస్తువులను మూటగట్టుతుండటం చూసి 'దొంగ... దొంగ' అంటూ బిగ్గరగా కేకలు పెట్టాడు. బయటకు వెళ్ళి తలుపులకు గడియపెట్టాడు. ఆ కేకలు విని చుట్టుపక్కల నివసిస్తున్నవారంతా పెద్ద సంఖ్యలో గుమికూడారు. కొందరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఇంటి నుండి బయటపడినా స్థానికులు, పోలీసులు విడిచిపెట్టరని ఇస్మాయిల్ భావించాడు. అవమాన భారంతో బీరువాలో ఉన్న చీరను లాగి దానితో ఉరివేసుకోవాలని యత్నిస్తుండగా... ఈలోగా పోలీసులు హుటాహుటిన ఇంట్లోకి వెళ్లి ఇస్మాయిల్‌ను నిర్బంధించి జైలుకు తరలించారు. జైలులో పోలీసులు విచారణ జరిపినప్పుడు చెల్లెళ్ల కోసమే ఇస్మాయిల్ దోపిడీ యత్నానికి పాల్పడినట్లు తెలుసుకుని దిగ్భ్రాంతి చెందారు.

## ఏకంగా 20ఏళ్లు కష్టపడి 12కిలోమీటర్ల గొయ్యి తవ్వారు....వాళ్లకు ఏం దొరికాయంటే..!

20 ఏళ్లు కష్టపడి.. 12 కిలోమీటర్ల లోతైన గొయ్యిని తవ్వారు.. చివరకు మనుషులు కొత్త విషయాలు తెలుసుకోవడానికి పాకులాడుతూనే ఉంటారు.ఈ అన్వేషణ కొన్నిసార్లు అద్భుతాలకు, ఆశ్చర్యాలకు మూలమవుతుంది. మరికొన్నిసార్లు చేదు అనుభవాలు మిగులుస్తుంది. ఒకటి రెండు కాదు.. ఏకంగా 20ఏళ్లు కష్టపడి 12కిలోమీటర్ల గొయ్యి తవ్వారు కొందరు. అంతా తవ్వాక వాళ్ళకు కనిపించిందేంటో తెలిస్తే షాకవుతారు.. ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్న ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే..

రష్యా దేశంలో 20ఏళ్ళు కష్టపడి 12కిలోమీటర్ల గొయ్యిని తవ్వారు. ఈ గొయ్యి పేరు 'ది కోలా సూపర్‌డీప్ బోర్‌హోల్' ప్రపంచంలో అత్యంత లోతైన గొయ్యి ఇదేనని అంటున్నారు. 1970ల కాలంలో ఈ గొయ్యి తవ్వకం మొదలైంది. ఈ పనులు 1992 వరకు నిరాటంకంగా కొనసాగాయి. 12ఏళ్ళపాటు తవ్వకాలు జరిగిన తరువాత ఇది కొనసాగించడానికి వారికి వీలుకాలేదు. ఆ గొయ్యిలో ఉష్ణోగ్రత ఏకంగా 180డిగ్రీల సెల్సియస్ కు చేరుకోవడంతో తవ్వకం పనులు నిలిపివేశారు. ఆ తరువాత మళ్లీ పనులు మొదలుపెట్టి ఈ మధ్యనే 12,200మీటర్లు పూర్తి చేశారు. ఈ విధంగా వారు 20ఏళ్ల కాలాన్ని వెచ్చించి 12కిలోమీటర్ల పొడవైన గొయ్యిని తవ్వారు.

ఈ గొయ్యిని తవ్వే కొద్దీ శాస్త్రవేత్తలకు చాలా ఆసక్తికరమైన నిజాలు తెలిశాయి. స్వర్గం, నరకం పేర్లు వినడమే కానీ ఎవ్వరూ చూసి ఉండరు. కానీ నరకానికి కేరాఫ్ అడ్రస్ గా ఈ గొయ్యిని చెబుతున్నారు. ఈ గొయ్యి లోపల 17సెకెన్ల నిడివితో ఓ వీడియోను విడుదల చేశారు. ఈ గొయ్యిలో 2.7 బిలియన్ సంవత్సరాల నాటి రాళ్ళుబటల్పడ్డాయి. అలాగే వేల సంవత్సరాలకు చెందిన 24రకాల ఏక కణ జీవుల కళేబరాలుకూడా కనిపించాయి. ఈ గొయ్యిని ఇంతటితో ఆపకుండా మరింత లోతుగా తవ్వుతామని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఈ గొయ్యి ద్వారా ఎన్నో కొత్త విషయాలు, మరెన్నో అద్భుతాలు తెలియవచ్చని వీరు భావిస్తున్నారు.

## నవవధువు ఆత్మహత్య

రంగారెడ్డి: ఎన్నో ఆశలతో అత్తారింట్లో అడుగుకు పెట్టిన ఆ యువతికి ఆ ఆశలు అడియాశలుగా మారాయి. జీవితాంతం తోడుగా ఉంటానన్న భర్తే ఆమె పాలిట రాక్షసుడిగా మారాడు. కన్న బిడ్డగా చూసుకుంటారని భావించిన అత్తామామలు సూటిపోటి మాటలతో చిత్రహింసలకు గురిచేశారు. భర్త, అత్తింటి వారి వేధింపులతో అలిసిపోయిన నవవధువు జీవితంపై విరక్తి చెంది తీసుకున్న నిర్ణయం ఆమె తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిల్చింది. మైలార్‌దేవ్‌పల్లిలో నవ వధువు ఆత్మహత్య కలకలం రేపుతోంది. భర్త, అత్తింటి వారి వేధింపులు తాళలేక కవిత ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. ఏడు నెలల క్రితం కాటేదాన్ నేతాజీనగర్‌కు చెందిన చంద్రశేఖర్‌తో కవితకు వివాహం జరిగింది. వివాహం అయిన కొన్ని రోజులకే కంత్రీగాడు తన అసలు రూపాన్ని బయటపెట్టాడు. అదనపు కట్నం తేవాలని మానసికంగా, శారీరకంగా చిత్ర హింసలకు గురిచేశాడు. భర్తకు తోడు అత్తా, మామలతో పాటు ఆడపడుచు సూటిపోటి మాటలతో కవితను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. భర్త కుటుంబం వేధింపులు భరించలేక కవిత తనువు చాలించింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని కవిత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కవిత తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు నలుగురిపై 304 బీ సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పెళ్లై అత్తారింట్లో సుఖసంతోషాలతో ఉంటుందనుకున్న తమ బిడ్డ ఇలా ప్రాణాలు తీసుకోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## పెంపుడు జంతువులకు సకాలంలో టీకాలు వేయించాలి



విజయనగరం: పెంపుడు జంతువుల నుంచి వ్యాధులు సంక్రమించకుండా జంతు ప్రేమికులు, సంరక్షకులు అప్రమత్తంగా ఉండాలని, వాటికి సకాలంలో టీకాలు వేయించాలని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి సూచించారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పశు సంవర్ధక కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మనికిష్టమైన జంతువుల నుంచి మనకు తెలియకుండానే రేబిస్, మెదడువాపు, బర్డ్ ఫ్లూ, ఎబోలా, ప్లేగు, ఆంత్రాక్స్ వంటి అనేక రకాల వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తరచూ వైద్య పరీక్షలు చేయించాలని, పరిశుభ్రత పాటించాలని చెప్పారు.

జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.ఎ. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ జూనోసిస్ దినోత్సవ ఆవశ్యకతను తెలియజేశారు. సంక్రమిత వ్యాధుల బారిన పడకుండా పరిశరాలను శుభ్రంగా ఉంచుకోవటంతో పాటు పెంపుడు జంతువులను కూడా పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. అనంతరం పశు సంవర్ధక శాఖ డీడీ వైవీ రమణ జంతు ప్రేమికులకు, సంరక్షలకులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. లూయిస్ పాశ్చర్ అనే శాస్త్రవేత్త 1885లో రేబిస్ వ్యాధికి తొలిసారిగా వేశారని, అది ఫలించి ఎంతో మంది ప్రాణాలను కాపాడిందని గుర్తు చేశారు. దానికి గుర్తుగా ఏటా జూలై 6న జూనోసిస్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు.

కార్యక్రమంలో భాగంగా నగరంలో వివిధ పెంపుడు జంతువులకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు, వివిధ ఆహార పదార్థాలు, వ్యాక్సిన్ అందజేశారు. మూడు నెలల వయస్సు దాటిన 284 పెంపుడు కుక్కలు, పిల్లులకు ఉచితంగా రేబీస్ వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశు సంవర్ధక శాఖ అధికారులు తెలిపారు.

స్థానిక కార్పొరేటర్ ఎవర్ణ విజయలక్ష్మి, ఉప సంచాలకులు డా. వి.వి. భాస్కర రాజు, డా. దామోదర రావు, సహాయ సంచాలకులు డా. కె.వి. రమణ, డా. రాంప్రసాద్, డా. ధర్మారావు, పశువైద్యులు డా. లలిత, డా. మోహన్, డా. అంజలి తదితరులు పాల్గొన్నారు.

## ఉరిశిక్ష పడిన పాకిస్తానీ అప్పీల్‌ను తోసిపుచ్చిన దుబాయి కోర్టు!

భారతీయ జంట హత్య కేసులో ఉరిశిక్షను ఎదుర్కొంటున్న పాకిస్తానీ అప్పీల్‌ను తాజాగా దుబాయి అత్యున్న న్యాయస్థానం తోసిపుచ్చింది. దీంతో పాక్ వ్యక్తికి మరణశిక్ష ఖాయం అయినట్లేనని విశ్లేషకులు చెబుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. 2020లో గుజరాత్‌కు చెందిన వ్యాపారవేత్త హిరేన్ అధియా , అతని భార్య విధి అధియా ని 28 ఏళ్ల పాక్ జాతీయుడు వారు నివాసం ఉండే అరేబియా రాంచెస్‌లోని మిరాడోర్‌లో అత్యంత కిరాతకంగా కత్తితో పొడిచి హత్య చేశాడు. ఈ కేసులో దోషిగా తేలిన అనంతరం నిందితుడికి దుబాయ్ క్రిమినల్ కోర్టు గతేడాది ఏప్రిల్‌లో ఉరిశిక్ష విధించింది.

కాగా, హిరేన్ దంపతులను తాను ఉద్దేశపూర్వకంగా హత్య చేయలేదని అందువల్ల ఉరిశిక్షను ఎత్తివేయాలని నిందితుడు దాఖలు చేసిన పిటిషన్‌లను దుబాయ్ కోర్ట్ ఆఫ్ అప్పీల్ గతేడాది నవంబర్‌లో తిరస్కరించింది. ఇక ఎమిరేట్స్ అత్యున్నత న్యాయస్థానమైన దుబాయ్ కోర్ట్ ఆఫ్ కాసేషన్ క్రిమినల్ ప్రొసీజర్స్ చట్టం ప్రకారం.. దుబాయ్ వైస్ ప్రెసిడెంట్, రూలర్ షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ ఆమోదముద్ర వేసిన తర్వాతే ఉరిశిక్షను అమలు చేస్తారు. ఇప్పటికే ఈ కేసులో నిందితుడి అప్పీల్‌ను దుబాయ్ కోర్ట్ ఆఫ్ ఫస్ట్ ఇన్‌స్టాన్స్, దుబాయ్ కోర్ట్ ఆఫ్ అప్పీల్ రెండూ తిరస్కరించాయి.

## 29 ఏళ్ల దండోరా ఉద్యమ ప్రస్థానం

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిగా, ఎస్ సి రిజర్వేషన్లలో దళితుల మధ్య సమాన ప్రాతినిధ్యం కోరుతూ 1994 జూలై 7 మంద కృష్ణ మాదిగ సారథ్యం లో తెలుగు నేల పై ఆవిర్భవించిన ఆత్మ గౌరవ దళిత ఉద్యమం ఇది . ప్రకాశం జిల్లా ఈదుమూడి అనే చిన్న పల్లెలో 10 మంది యువకులతో ఈ ఉద్యమం పురుడు పోసుకుంది. ఎం ఆర్ పి ఎస్ లేదా మాదిగ దండోరా ఉద్యమం పేరు తెలియని వారు రెండు తెలుగు రాష్ట్రాల్లో లేరంటే అతిశయోక్తి కాదు. ఆంధ్ర ప్రదేశ్ లో పురుడు పోసుకున్న ఈ ఉద్యమం కాల క్రమేణా దినదినాభివృద్ధి చెందుతూ తన పరిధిని విస్తరించుకుంటూ దేశంలోని వివిధ రాష్ట్రాలకు పాకింది . ఎందరినో ఉద్యమం పథం లోకి దింపింది. ప్రపంచ స్థాయి ఉద్యమంగా మారింది. రిజర్వేషన్లలో సమాన వాటా కోసం సమరశంఖం పూరించింది ఈ ఎమ్మార్పీఎస్ ఉద్యమం.

దళితుల మధ్య రిజర్వేషన్ ఫలాల సమ పంపిణీ కి సంబంధించిన ఈ అంశం అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టింది కానీ, దళితుల్లో అప్పటిదాకా ఎక్కువ మొత్తం లో రిజర్వేషన్ల ఫలాలను అనుభవిస్తున్న సోదర వర్గం నుండి మాత్రం ప్రతిఘటన ఎదుర్కొంది. అనేక అధ్యయనాలు, పరిశీలన లు జరిగిన తరువాత "వర్గీకరణమే " న్యాయం అని నివేదికలు రావడం దండోరా ఉద్యమానికి నైతిక బలాన్ని పెంచింది . ఈ ఉద్యమం లక్షలాదిమంది మాదిగలకు మనుష్యులుగా గుర్తింపును, గౌరవాన్ని హుందాతనాన్ని తెచ్చిపెట్టింది. లక్షలాది మంది మాదిగలను సమీకరించి మహాసభలు, నిరాహర దీక్షలు, ధర్నాలు, రాస్తా రోకోలు, ఘోరావ్ లు, బ్లాక్ డే లు జరిపి కుంభకర్ణుడి నిద్ర నటిస్తున్న ప్రభుత్వాధిపతులను మాదిగల డిమాండ్ ను గుర్తించేలా చేయగలిగింది . మాదిగల్లో ఐక్యతని, ఆత్మవిశ్వాసాన్ని, హక్కుల పట్ల గొప్ప చైతన్యాన్ని కలిగించింది.




"మేకల్ని బలి ఇస్తారు.. పులుల్ని కాదు. మేకల్లా కాకుండా పులుల్లా బతకండి" అన్న అంబేద్కర్ ఉద్బోధ లోంచి, "హక్కుల కోసం బిచ్చమెత్తకండి పోరాడి సాధించుకోండి" అన్న బాబూ జగ్జీవన్ రాం పిలుపు లోంచి, "పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప" అన్న కార్ల మార్క్ మాట నుండి, "హక్కుల కోసమే తప్ప ఎవ్వరి మీదా మాకూ ద్వేషం లేదు" అన్న అబ్రహం లింకన్ మనోసరస్సు నుండి, బుద్ధుని అష్టాంగ మార్గం నుంచి, క్రీస్తు ప్రేమ సందేశం నుంచి అన్నింటికీ మించి నిజ జీవితంలో అనుభవిస్తున్న అంటరానితనం ఆకలి మంటలలోంచి మనుషులుగా గుర్తింపుకోసం మానవ హుందాతనం కోసం కనీస హక్కుల సాధన కోసం సమాజం అట్టడుగు పొరల్లో విరిగి నలిగిన లక్షలాది మంది మాదిగల కోసం ముఖ్యంగా మాదిగ అస్తిత్వం కోసమే పుట్టింది "దండోరా" ఉద్యమం. సమాజంలో తన కులం పేరు చెప్పుకోవడానికి భయపడిన మాదిగోడు దండోరా రగిల్చిన ఉద్యమం స్ఫూర్తితో తమ పేరు చివర తన కులం పేరును గర్వంగా ఉంచగలిగాడు. జనాభా దామాషా ప్రకారం హక్కులు న్యాయం గుర్తింపు ప్రతి సాంఘిక సమూహానికి కావాలని అణగారిన కులాలు జాతులకు మేలుకొలుపు బృంద గీతిక అయ్యింది దండోరా ఉద్యమం.

కేంద్ర సర్వీసులలోను, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులలోను, నియామకాల్లో మాలలకు 80% ఉద్యోగాలిస్తూ ఉంటే మాదిగలకు 20% ఉద్యోగాలు మాత్రమే దక్కడం . రాజకీయ పార్టీలు కూడా తమ ప్రతినిధులుగా మాలలకే ఎక్కువ సీట్లు కేటాయించడం జరిగిన దరిమిలా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో SC రిజర్వ్డ్ సీట్లు 40కు పైగా ఉంటే పది సీట్లు మాత్రమే మాదిగ MLA లు ఉండడం, ఆనాటికి ఉన్న ఆరు పార్లమెంట్ రిజర్వుడు సీట్లలో 5 మాల ప్రతినిధులు ఉండడం, కేంద్ర రాష్ట్ర మంత్రులలో కూడా అధిక భాగం మాల వారికే దక్కడం ఇలాంటి ఎన్నో ఎన్నో సంఘటనలు ఈ దండోరా ఉద్యమానికి పుట్టుకకు కారణాలుగా చెప్పుకోవచ్చు . ఉద్యోగస్థులలో ఐతే మాదిగలు చాలా వెనుకబడి ఉన్నారు. నిరుద్యోగుల సంఖ్య అయితే గణనీయంగా పెరుగుతూ మాదిగ యువకులను అతివాద ఉద్యమాలు తీవ్రంగా ఆకర్షించ సాగాయి. ఈ వెనుకబాటు తనమే మాదిగలను సమాజంలో తన స్థానము ఏమిటో అనేది గుర్తించడానికి కారణ భూతమైనది.

కారణాలు అన్నిటి వలన మాదిగలు ఆత్మగౌరవం కొరకు పోరాటం మొదలు అయింది. మానవ హక్కుల కోసం ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం కోసం కొంచెం ఆలస్యంగా అయిన మాదిగలు నడుంబిగించారు. మానవహక్కుల పోరాట పరిరక్షణ దిశలో ఆత్మ రక్షణ నుండి, ఆత్మగౌరవం కోసం వచ్చిన చైతన్యమే దండోరా ఉద్యమం. ఈ ఉద్యమం 1994 లో అస్తిత్వ గౌరవం సమాన అభివృద్ధి, సమాన అవకాశాలు అనే బాగా వెనుకబడిన షెడ్యూల్ కులాలు నుండి వచ్చిన ఆలోచన. ఈ కారణాల వలన మాదిగ కార్యాచరణ ప్రణాళికగా దండోరా ఉద్యమం ఆవిర్భవించింది. దండోరా ఉద్యమం లేకపోతే ఈ రోజుకీ సమాజములో మాదిగల స్థాయి దిగజారి ఉండేది. దండోరా పుణ్యమా అని రాజకీయ పార్టీలలో పదవులు పొంది ఉద్యమాన్ని హేళన చేస్తున్నారు కొందరు మాదిగ నాయకులు. ప్రతి ఒక్కరు దండోరా పూర్వము మాదిగల చరిత్ర, దండోరా తరువాత మాదిగల చరిత్ర తెలుసుకుని విమర్శలు చేయాలా వద్దా అని పునః పరిశీలించు కోవడం ఆవశ్యకం. లేదంటే ఉద్యమ చరిత్రలో హీనులుగా మిగలడం తథ్యం.

2000 లో సాధించిన వర్గీకరణ ఫలితం గా ఎస్సి లలో అధిక సంఖ్యలో ఉన్న మాదిగలు వర్గీకరణ ఫలితంగా అనేక మేలులు పొందారు . 2004 నవంబర్ 5 న సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణ చట్టాన్ని కొన్ని సాంకేతిక కారణాలు చూపెడుతూ రద్దు చేసింది. వర్గీకరణ కోల్పోయాక మాదిగ ఉద్యమ ప్రయాణం పొగడ్తలూ సంపాదించింది , విమర్శలకు లోనైంది . ఆరోగ్యశ్రీ, వృద్ధులు వితంతువుల వికలాంగుల పెన్షన్ వంటి పథకాల రూపకల్పనకు ఎమ్మార్పీఎస్ పోరాటమే భూమిక . 2007 లో కేంద్ర ప్రభుత్వం ఎస్సి ల రిజర్వేషన్ వర్గీకరణ అంశం పై ఉషా మెహ్రా కమిషన్ ను ఏర్పాటుచేసింది. 2008 లో ఈ కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించి ఎస్ సి వర్గీకరణ ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని తన నివేదికలో వెల్లడించింది. అయిన పాలక పక్షాలు మాదిగల పై తన సవతి ప్రేమను చూపుతూ, ప్రతిపక్షాలు ఈ అంశాన్ని తమ రాజకీయాలకు వాడుకుంటూ పబ్బం గడుపుతున్నాయి. 29 సంవత్సరాలనుండి తమ లక్ష్యం - ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ సాధించి తీరాలని తమ ఆశయ సాధన కోసం మాదిగ మహాత్ముడు, ఉద్యమ సూర్యుడు మందా కృష్ణ మాదిగ నేతృత్వం లో ఈ ఉద్యమం నడుస్తూ ఉంది.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్ మాదిగ
9490833108.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. గురువారం నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వర్షం పడుతున్నా లెక్క చేయకుండా ఎమ్మెల్యే ప్రతీ ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయాలు, పార్టీలు చూడకుండా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలుతో ప్రభుత్వ పనితీరును అర్థం చేసుకోవచ్చునన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. 12వ వార్డులో సుమారు రూ.1.50 కోట్లు అభివృద్ధి పనులకు కేటాయించడం జరింగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, కమిషనర్ కనకారావు, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, అయ్యరక కార్పోరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు, కోఆప్షన్ మెంబర్ షేక్ రోజా, కౌన్సిలర్ భేతిరెడ్డి రత్నంతో పాటు వైసిపి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దళిత, గిరిజనులపై మూత్ర విసర్జన చేసే సమాజంలో ఉండటం సిగ్గుచేటు



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** దళిత, గిరిజనులపై మూత్ర విసర్జన చేసే సమాజంలో ఉండడం సిగ్గుచేటని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి అన్నారు. గురువారం ఆమె తన నివాసంలో అన్న జీఎన్ఆర్‌తో కలిసి బాబు జగజీవన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివక్షకు గురిచేసి, బహిరంగంగా అవమానించి, కాళ్ళు కడిగి సన్మానం చేయడం ద్వారా వివక్ష అనే భావన తొలగిపోదన్నారు. నేటికీ కూడా మనువాదులు ఉండే సమాజంలో ఉన్నామనే భావనను ప్రతిసారి ఏదో ఒక ఘటన ద్వారా గుర్తు చేస్తూనే ఉన్నారన్నారు. ఇకనైనా దళిత గిరిజనులు ఏకమై చదువుపై దృష్టి కేంద్రీకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ ఎండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం.అప్పలరాజు, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వార్డులో "జగనన్న సురక్ష" క్యాంపు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా "జగన్న సురక్ష" క్యాంపు కార్యక్రమంలో భాగంగా ఈ రోజున విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వార్డు సాదిఖాన కళ్యాణ మండపంలో "జగనన్న సురక్ష" క్యాంపు జరిగింది.ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని లబ్ధిదారులకు సంబందిత సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,జోనల్ కమిషన్ ఆర్.జి.వి కృష్ణ,డిప్యూటీ తసీల్దార్ త్రినాధరావు, ఎపిడి పద్మావతి, ఏఈ రమణమ్మ, వీఆర్ఓ నాగేశ్వరరావు,44వార్డు నాయకులు హాబీబ్, సీతారాం, హీర, పి.గోపి, హరిపట్నాయక్, మహాదాస్య గోపి, సుధాకర్ రెడ్డి,ప్రసాద్,ఇతర ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది,వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీసా, మాస్టర్, రూపే.. ఏ కార్డు కావాలో మీ ఇష్టం




మనకు ఒక మొబైల్ నెట్‌వర్క్ నచ్చకపోతే మొబైల్ నంబర్ పోర్టబిలిటీ సదుపాయం ద్వారా వేరే నెట్‌వర్క్‌కు మారుతున్నాం. ఇకపై డెబిట్/క్రెడిట్/ ప్రీపెయిడ్ కార్డుల విషయంలోనూ ఈ సదుపాయం అందుబాటులోకి రానుంది. వినియోగదారుడు తనకు నచ్చిన పేమెంట్ నెట్‌వర్క్‌ను ఎంచుకోవచ్చు. మాస్టర్ నుంచి రూపేకు, వీసా నుంచి మాస్టర్‌కు.. ఇలా మీకు నచ్చిన కార్డు నెట్‌వర్క్‌కు మారేందుకు ఆర్‌బీఐ వెసులుబాటు కల్పిస్తోంది. క్రెడిట్/డెబిట్/ప్రీపెయిడ్ కార్డ్ కస్టమర్లకు ఈ సౌకర్యం అక్టోబర్ 1 నుంచి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సన్నాహాలు చేస్తోంది.

ప్రస్తుతం మన దేశంలో వీసా, మాస్టర్ కార్డ్ , రూపే, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ , డైనర్స్ క్లబ్ సంస్థ కార్డు నెట్‌వర్క్ సేవలు అందిస్తున్నాయి. ఈ సంస్థలు బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలతో కలిసి ఒప్పందం కుదుర్చుకుంటున్నాయి. దీని ప్రకారం.. వినియోగదారుడికి ఏ కార్డు జారీ చేయాలన్నది సదరు కార్డు జారీ సంస్థదే నిర్ణయం. ఇకపై ఈ విషయంలో వినియోగదారుడిదే అంతిమ నిర్ణయం కానుంది. అంటే.. వీసా కార్డ్ ఉన్న వారు మాస్టర్ కార్డ్, రూపే లేదా మరేదైనా నెట్‌వర్క్‌కు మారాలనుకుంటే ఇకపై మారొచ్చు. దీనికి సంబంధించి ఆర్‌బీఐ తన తాజా ముసాయిదా సర్క్యులర్ జారీ చేసింది. దీనిపై ప్రస్తుతం అభిప్రాయాలు కోరుతోంది. అక్టోబర్ 1 నుంచి ఈ సదుపాయాన్ని తీసుకొచ్చేందుకు సన్నద్ధం అవుతోంది. ముసాయిదా ప్రకారం..

కార్డ్ జారీచేసే వారు ఆయా సంస్థలతో ముందస్తు ఒప్పందాలు చేసుకొని.. వినియోగదారులు ఇతర నెట్‌వర్క్‌ల సేవలను పొందకుడా నిరోధించకూడదు.

కార్డ్ జారీచేసే సంస్థ ఒకటి కంటే ఎక్కువ ఫైనాన్షియల్ నెట్‌వర్క్‌లతో సంబంధాలు పెట్టుకోవాలి. వాటికి సంబంధించిన కార్డులు జారీ చేయాలి.

అర్హులైన కస్టమర్లకు కార్డ్‌ను ఎంచుకొనే వెసులుబాటును కల్పించాలి. ఎప్పుడైనా పోర్ట్ చేసుకొనే అవకాశం ఉండాలి.

ఇది వరకే క్రెడిట్ కార్డ్/ డెబిట్ కార్డు తీసుకున్న వారు కొత్త కార్డు నెట్‌వర్క్‌కు మారొచ్చు. రెన్యువల్ సమయంలో కార్డు నెట్‌వర్క్‌ను మార్చమని బ్యాంకులను లేదా ఆర్థిక సంస్థలను కోరొచ్చు. కొత్తగా కార్డు తీసుకునే వారు సైతం ఫలానా నెట్‌వర్క్ కార్డు కావాలని అడగొచ్చు. తాజా ప్రతిపాదనతో కస్టమర్లు తమకు నచ్చిన కార్డు నెట్‌వర్క్‌ను ఎంచుకొనే వెసులుబాటు లభించనుంది. రూపే క్రెడిట్ కార్డును యూపీఐతో లింక్ చేసుకొనే సదుపాయం అందుబాటులోకి వచ్చిన వేళ ఈ నిర్ణయంతో చాలా మందికి ఊరట లభించనుంది.

## రైతులకు పూర్తి స్థాయిలో విత్తనాలు పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలం



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** రైతులకు పూర్తి స్థాయిలో వరి విత్తనాలు పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఎద్దేవా చేశారు. గురువారం ఆయన నర్సీపట్నంలో ఆ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మాది రైతు ప్రభుత్వమని డబ్బాలు కొట్టుకునే నర్సీపట్నం ఎమ్మెల్యే ఇప్పటి వరకూ నాతవరం, మాకవరపాలెం, గొలుగొండ మండలాల్లో రైతులకు విత్తనాలు ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. ఏడాదికి ఎంత విత్తనాలు అవసరం అవుతుందో ఏపి సీడ్స్ ఎండికి తెలియదా లేక మొద్దు నిద్ర పోతున్నారా అని ప్రశ్నించారు. రైతులకు ఇంత అన్యాయం జరుగుతుంటే ఎండి ఏమి చేస్తున్నారో అర్థం కావడం లేదని దుయ్యబట్టారు. తాము రైతుల కోసం ఎంతో చేస్తున్నామని చెప్పుకునే నేటి పాలకులు రైతులకు అవసరమైన పూర్తి స్థాయి విత్తనాలు పంపిణీ చేయకపోవడం సరైంది కాదన్నారు. గత 20 రోజులుగా రైతుల దగ్గర డబ్బులు తీసుకుని ఈరోజుకీ విత్తనాల ఇవ్వలేదంటే ఈ ప్రభుత్వం చేతగాని ప్రభుత్వం కాదా, స్థానిక ఎమ్మెల్యే తన నియోజకవర్గానికి అవసరమైన విత్తనాలు రప్పించడంలో విఫలమయ్యారన్నారు. తగినంత స్టాకు మా దగ్గర లేదని ఏపీ సీడ్స్ ఎండి చెబుతున్నారని, అలాంటప్పుడు రైతుల వద్ద ముందస్తుగా డబ్బులు తీసుకోవడం ఏంటన్నారు. దీనిపై ఏపి సీడ్స్ చైర్మన్ పట్టించుకోలేదన్నారు. వ్యవసాయశాఖ మంత్రి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా రెండు రోజుల్లో రైతులకు అవసరమైన విత్తనాలు పూర్తి స్థాయిలో పంపిణీ చేయాలని, లేదంటే కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, 2వ వార్డు ఇన్‌చార్జ్ మొండం శివ, గొలుగొండ మండల నాయకులు డాక్టర్ నారాయణరావు, వీసం వెంకటేష్, బోడెపు తాతబాబు, మాకిరెడ్డి వెంకటరమణ, కర్రి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పాధ్యాన్యత పనులు పూర్తిచేయుటకు అవసరమగు సిమెంటు కొనుగోలుకు అనుమతించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో రెండవ విడత రీ-సర్వే పనులు, ఉపాధి హామీ పథకం, జగనన్న పాలవెల్లువ, పి.ఎం.కిసాన్ ఇ-కెవైసీ, ఆధార్ సీడింగు, స్పందన, జగనన్న కు చెబుదాం, జగనన్న సురక్ష, భూసేకరణ, కౌలురైతు కార్డులు పంపిణీ, గొడౌన్లు నిర్మాణం తదితర అంశాలపై సమీక్ష చేసారు.

సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రీ సర్వే పథకాన్ని నిర్ణీత గడువులోగా పథకాన్ని పూర్తిచేయుటకు రెండవ విడత రీసర్వేలో యిచ్చిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలన్నారు. ప్రాధాన్యతా భవనాల నిర్మాణపనులు సెప్టెంబరు నాటికి పూర్తిచేసి సంబంధిత శాఖలకు అందజేయాలన్నారు. పి.ఎం.కిసాన్ ఇ-కెవైసీ 31వ తేదీనాటికి పూర్తిచేయాలని, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. పనులలో వందరోజులు పనిదినాలు కల్పించాలని, కనీస వేతనం 272 రూపాయలు అందించాలని, ప్రతి కుటుంబానికి కనీసం 75రోజులు పని దినాలు తక్కువ కాకుండా అందించాలని, సకాలంలో పేమెంటు అందించాలని తెలిపారు. రాష్ట్రంలో కౌలురైతు గుర్తింపు కార్డులు జారీ లక్ష్యం అయిదు లక్షల డబ్బుదిఏడు వేలు కాగా మూడు లక్షల ఎనభైనాలుగువేలు మాత్రమే పంపిణీచేసారని లక్ష్యం మేరకు కార్డులు జారీచేయాలన్నారు. స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాలలో ప్రజల సమస్యల పరిష్కారంలో సంతృప్తి స్థాయిని పెంచుటకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జల్లాలో నిర్మాణపనులు పూర్తయిన భవనాలను సంబంధిత శాఖలకు అప్పగించుటకు చర్యలు తీసుకుంటున్నామని, నిర్మాణంలో గల ప్రాధాన్యత భవనాలు గ్రామ సచివాయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులను సకాలంలో పూర్తిచేయుటకు అవసరమగు సిమెంటు కొనుగోలు చేయుటకు అనుమతులు ఇవ్వాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్ర రావు, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ , జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, జిల్లా వ్యవసాయ అదికారి రాబర్ట్ పాల్, జిల్లా కోపరేటరేటివ్ అధికారి సన్యాసినాయుడు, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె. రాజ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ముఖద్వారం వద్ద జారిపడిన శ్రీవారి హుండీ



తిరుమల : శ్రీవారి హుండీ ఆలయ ముఖద్వారం వద్ద జారి కింద పడిపోయింది. సాధారణంగా శ్రీవారి ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకలను హుండీ నిండిన అనంతరం ఆలయం వెలుపలికి తీసుకువచ్చి లారీ ద్వారా నూతన పరకామణికి తీసుకువెళతారు. దీనిలో భాగంగా హుండీని పరకామణికి తీసుకువెళ్లే క్రమంలోఆలయం వెలుపల లారీలోకి ఎక్కిస్తున్నారు. ఈ క్రమంలో ఆలయ ముఖద్వారం వద్ద హుండీ జారి కిందపడింది. దీంతో అందులో ఉన్న కొంత నగదు బయటకు వచ్చింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది హుండీను లారీలోకి జాగ్రత్తగా ఎక్కించారు. సిబ్బంది అప్రమత్తంగా లేకపోవడంతోనే ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తోంది.

## జీఎస్టీ అధికారుల కిడ్నాప్

తనిఖీల కోసం వచ్చిన జీఎస్టీ అధికారులను అయిదుగురు వ్యక్తులు కిడ్నాప్‌చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు గంటల వ్యవధిలోనే నిందితులను వెంటాడి పట్టుకొని ఆ అధికారులను రక్షించారు. సరూర్‌నగర్ ఠాణా పరిధిలో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన సయ్యద్ ఫిరోజ్(36) అక్కడే ఇనుము కరిగించే వ్యాపారం చేస్తున్నాడు. హైదరాబాద్‌లో ఇనుప వస్తువులను సేకరించి నిల్వచేసేందుకు సరూర్‌నగర్‌లోని క్రాంతినగర్‌లో నకిలీ జీఎస్టీ నంబరుతో స్క్రాప్ గోదాము ఏర్పాటుచేశాడు. జీఎస్టీ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా. డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ (డీజీజీఐ) ఇన్‌స్పెక్టర్లు ఆనంద్, మణిశర్మ గత నెల 30న తనిఖీలకు వెళ్లగా గోదాము మూసివేసి ఉండడంతో దాన్ని సీజ్ చేశారు. బుధవారం తనీఖీలు చేపడతామని యజమానికి సమాచారం అందించారు. దీంతో సయ్యద్ ఫిరోజ్ తన సోదరులైన గుంటూరుకు చెందిన సయ్యద్ ముజీబ్(37), సయ్యద్ ఇంతియాజ్(33), మరో బంధువుతో పాటు డ్రైవర్ షేక్ ముషీర్(29)కు సమాచారం అందించి నగరానికి రావాలని కోరాడు. దీంతో వారంతా ఇక్కడికి చేరుకున్నారు. మరోవైపు, బుధవారం ఉదయం జీఎస్టీ అధికారులు గోదాము వద్దకు వచ్చారు.

ఫిరోజ్, అతని సోదరులు గుర్తింపు కార్డులడగడంతో అధికారులు చూపించారు. దీంతో తమ గోదామును సీజ్ చేస్తారని భావించి అయిదుగురు వ్యక్తులు.. తొలుత అధికారులపై తీవ్రంగా దాడిచేశారు. అనంతరం వారిని కిడ్నాప్ చేసి ఫార్చ్యూనర్ కారులో మరోచోటికి తీసుకెళ్లేయత్నంచేశారు. రూ.5 లక్షలు ఇస్తే వదిలేస్తామని వారిని బెదిరించారు. అధికారుల్లో ఒకరు చాకచాక్యంగా వ్యవహరించి తమ పై అధికారులకు చరవాణి ద్వారా సమాచారమివ్వడంతో వారు స్థానిక పోలీసులకు విషయాన్ని చేరవేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు బృందాలుగా వాహనాల తనీఖీ చేపట్టారు. అదేవిధంగా నిఘానేత్రాలు, అధికారుల ఫోన్‌నంబర్ల ఆధారంగా సిగ్నళ్లను పరిశీలించి రాకపోకలు గమనించారు. ఈ క్రమంలో దిల్‌సుఖ్‌నగర్‌లోని రాజీవ్‌చౌక్ వద్దకు రాగానే వాహనం నంబర్ ఆధారంగా పట్టుకున్నారు. నిందితుల్లో ఒకరు పరారు కాగా.. మిగిలిని నలుగురిని అదుపులోకి తీసుకొని అధికారులను కాపాడారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశామని, నిందితులపై గతంలో ఏమైనా కేసులు ఉన్నాయా? అనే విషయాలనూ ఆరా తీస్తున్నట్లు డీసీపీ వెల్లడించారు. అదేవిధంగా జీఎస్టీ చెల్లింపులపై కూడా విచారణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

## మద్యం మత్తులో దంపతులు.. రైల్వేస్టేషన్‌లో చిన్నారి కిడ్నాప్

రెజిమెంటల్ బజార్: సికింద్రాబాద్ పరిధిలోని గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడు నెలల చిన్నారి కన్నయ్య కిడ్నాప్ అయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన పింకీదేవి, అజయ్ పటాన్‌చెరులోని ఇస్నాపూర్ లో కూలి పనులు చేసుకుని జీవిస్తున్నారు. వారికి నలుగురు పిల్లలు ఉన్నారు. దంపతులకు తరచూ మద్యం తాగే అలవాటుంది.

ఈనెల 4న స్వగ్రామానికి వెళ్లేందుకు తమ నలుగురి పిల్లలతో వారు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. రైల్వేస్టేషన్‌కు చేరే సమయంలో దంపతులు మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ముగ్గురు చిన్నారులు వారి వెంటే ఉండగా ఏడు నెలల కన్నయ్య ఒక్కసారిగా కనిపించకుండా పోయాడు. చిన్నారి కోసం రైల్వేస్టేషన్ పరిసరాల్లో వెతికినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో దంపతులు గోపాలపురం పోలీసులను ఆశ్రయించారు. దీంతో పోలీసుల కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. బాలుడిని ఓ మహిళ అపహరించినట్లు.. ఆమె చెన్నైలో ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# వివాహితను గర్భవతి చేసి.. హత్యచేసిన ప్రియుడు

లఖ్‌నవూ: ఓ గర్భిణిని ఆమె ప్రియుడు హత్య చేసిన ఘటన ఉత్తరప్రదేశ్ జిల్లాలో చోటు చేసుకొంది. నిందితుడు తన స్నేహితుల సాయంతో ఈ దారుణానికి ఒడిగట్టాడు. పోలీసుల కథనం ప్రకారం..

మేరట్ జిల్లాకు చెందిన ఓ మహిళకు 2015లో వివాహం జరిగింది. భర్తతో ఆమెకు తరుచూ గొడవలు జరుగుతుండడంతో వివాహం జరిగిన ఏడాదికే పుట్టింటికి వచ్చేసింది. అదే ప్రాంతానికి చెందిన ఆదేశ్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి.. అది ప్రేమగా మారింది. ఈ క్రమంలో ఆమె గర్భందాల్చింది. దాంతో ఆమె తనని పెళ్లి చేసుకోవాలని ఆదేశ్‌ను కోరింది. ఇందుకు ఇష్టం లేకపోవడంతో అతడు తప్పించుకు తిరగడం మొదలుపెట్టాడు. దీంతో ఆమె కచ్చితంగా తనని పెళ్లి చేసుకోవాలని అతడిపై ఒత్తిడి తెచ్చింది. ఈ నేపథ్యంలో తన ప్రియురాలిని చంపేందుకు నలుగురు స్నేహితులతో కలిసి ఆదేశ్ పథకం రచించాడు. దీనిలో భాగంగా.. ఒకసారి మాట్లాడాలని తన ఇంటి దగ్గరకు ఆమెను పిలిపించాడు. ఆమె రాగానే తన స్నేహితులతో కలిసి ఓ పెద్ద రాయి తో దాడి చేశాడు. ఫలితంగా సదరు మహిళ అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయింది. మృతదేహాన్ని అక్కడే వదిలి నిందితులు పారిపోయారు. మూడు రోజుల అనంతరం సమీపంలోని పొలంలో మహిళ మృతదేహాన్ని కుటుంబసభ్యులు గుర్తించి.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆదేశ్, దీపక్, ఆర్యన్, సందీప్, రోహిత్‌ను అరెస్టు చేశారు.

